# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 26, మార్చి, 2023 — 16 పేజీలు


## శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు భేష్



హోంమంత్రి మహమ్మద్ అలీ

2లో..

## రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 31

సహర్

ఉ॥ 04 : 51



# నిలువెల్లా నిర్లక్ష్యపు రోగం



2 లో..

**భీమదేవరపల్లి, ప్రభాతవార్త :**

వరంగల్ ఎంజిఎం మార్చురీ సిబ్బంది నిర్లక్ష్యం మరోసారి బయటపడింది. ఒకరి మృతదేహం బదులు పోస్ట్ మార్టం సిబ్బంది వేరే మృతదేహాన్ని ఇవ్వడంతో అంత్యక్రియల వేళ అవాక్కవడం బంధువుల వంతైంది. పసి పిల్లల మార్పిడి ద్వారా ఘనత వహించిన ది గ్రేట్ ఎంజిఎం ఆసుపత్రి చివరకు శవాలను కూడా తారుమారు చేసి చేతులు దులుపుకుంది.

- మారని ఎంజిఎం తీరు
- మృతదేహాల అప్పగింతలోనూ అదే నిర్లక్ష్యం
- ఎంజిఎంలో శవాల తారుమారు
- అంత్యక్రియల వేళ గుర్తించిన బంధువులు

# జోరుగా మట్టి వ్యాపారం



2 లో..

## అధికారం ఉంటే ఏదైనా సాధ్యమే

## పంచాయతీరాజ్ అధికారుల రూటే సపరేటు

తొర్రూరు రూరల్, ప్రభాతవార్త

ప్రభుత్వం ద్వారా మంజూరైన పనులకు అనుమతులు పొందిన తర్వాతనే పనులు చేపట్టాలి.. అందుకు విరుద్ధంగా గత రెండునెలల క్రితం పంచాయతీరాజ్‌శాఖ ద్వారా మండలంలోని చర్లపాలెం గ్రామం నుండి హరిపిరాల గ్రామం వరకు సుమారు 6కిలోమీటర్ల దూరం వరకు రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. ఇది ఇలా ఉండగా సంబంధిత రోడ్డు కాంట్రాక్టర్ ఒ రైతు వ్యవసాయ భూముల నుండి మట్టి తవ్వకాలు చేస్తూ నూతనంగా చేపడుతున్న రోడ్డుకు ఆ మట్టిని వినియోగిస్తున్నాడు. ఈ క్రమంలోనే ప్రభుత్వ జీవో ప్రకారం ఏ పనులు చేపట్టినా సంబంధిత శాఖల ద్వారా అనుమతులు పొందిన తర్వాత త్రవ్వకాలు చేపట్టాలి అలా కాకుండా తనవెనుక అధికారబలం ఉందనే అక్కసుతో ఎలాంటి అనుమతులు పొందకుండానే రైతు వ్యవసాయభూమిలో ఉన్న మట్టిని అక్రమంగా త్రవ్వి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు.

## విభజన హామీలను అమలు చెయ్యని బిజెపిని రాష్ట్రంలో అడుకు పెట్టనివ్వం



16లో..

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్

ప్రజలను మోసం చెయ్యడంలో బిజెపిది అందవేసిన చెయ్యని ఎన్నికలహామీలను తుంగలో తొక్కిందని, విభజన చట్టంలో పొందుపర్చిన హామీలలో ఒక్కటి కూడా అమలు చెయ్యని బిజెపిని రాష్ట్రంలో అడుగు పెట్ట నివ్వమని సిపిఐ రాష్ట్రకార్యదర్శి కూనంనేని సాంబశివరావు హెచ్చరించాడు.

# అవార్డుల సందడితో ముురిసిన పల్లెలు





2 లో..

**ములుగు జిల్లా ప్రభాతవార్త:**

దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారం జిల్లా స్తాయి, జాతీయ పంచాయతీల అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం శనివారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణ ఆదిత్య, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఇలా త్రిపాఠి, జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా గ్రంథాలయం చైర్మన్ గోవిందనాయక్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పల్లా బుచ్చయ్యలతో కలిసి ప్రారంభించారు.

- జాతీయ అవార్డుల దిశగా కృషిచేయాలన్న జిల్లా కలెక్టర్
- జిల్లా స్థాయి జాతీయ అవార్డులకు 9వ కేటగిరిలలో ఎంపికైన 27 ఆదర్శ గ్రామపంచాయతీలు
- వచ్చే ఏడాదిలో జాతీయ స్థాయి అవార్డు సాధించాలి
- జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణ ఆదిత్య

## శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు బేష్

**తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోనే తగ్గిన నేర చరిత్ర**

**ఫ్రెండ్లీ పోలీసులు నినాదంతో ప్రజల మమేకం.**

**నాలుగు పోలీస్ స్టేషన్ నూతన భవనాల ప్రారంభం.**

**మంత్రి పర్యటనతో పోలీసుల భారీ బందోబస్తు**

**టేకుమట్ల, మార్చి 25, ప్రభాతవార్త**

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు వెలకట్టలేనివని పరిరక్షణలో పోలీసుల సేవలు వెలకట్టలేనివని రాష్ట్ర హోంశాఖ మంత్రి ముహమ్మద్ అలీ అన్నారు. భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి, టేకుమట్ల మండల కేంద్రాలలో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను ఆయన డిజిపి అంజన్ కుమార్‌తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హోంశాఖ మం త్రి మహమ్మద్ అలీ, డిజిపి అంజన్ కుమార్ హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసు వ్యవస్థను పటిష్టపరిచినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం శాంతిభద్రతల విషయంలో సమూలమైన మార్పులు జరిగాయని గుర్తు చేశారు. ఫ్రెండ్లీ పోలీసుల నినాదంతో తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు పోలీసులకు దగ్గరయ్యారని స్పష్టం చేశారు. మహిళల రక్షణ కోసం షీ టీములు ఏర్పాటు చేయడం క్రైమ్ కో ఆర్డినేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రధానంగా గ్రామీణ స్థాయి నుండి పట్టణాలు వరకు సిసి కెమెరాలు విస్తృతంగా ఏర్పాటు చేయడం జరిగిందని, దీంతో నేర చరిత్రను పూర్తిగా చేయడం జరిగిందని, దీంతో నేర చరిత్రను పూర్తిగా నిర్మూలించగలిగామని చెప్పారు. గతంలో ఇరుకు గదుల్లో కొనసాగిన పోలీస్ స్టేషన్లకు కోట్లాది రూపాయల వెచ్చించి ప్రభుత్వం ప్రస్తుతం స్టార్ హోటల్లో లాంటి సదుపాయాలు కలిగిన నూతన భవనాలను నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. ఒక్కొక్క పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి రూ. 2.50 కోట్ల నిధులతో అన్ని అంగులతో భవన నిర్మాణాలు నిర్మించడం జరుగుతుందని చెప్పారు. పోలీసులకు నూతన వాహనాలను అందించి, పోలీస్ స్టేషన్ల నిర్వహణ కోసం నిధులను కేటాయించడం జరుగుతుందని చెప్పారు. నీళ్ల నిధులు నియమకాలు సాధన కోసం సాగిన పోరాటంలో సీఎం కేసీఆర్ ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని హోంమంత్రి గుర్తు చేశారు. రాష్ట్ర సాధనకు 24గంటల పాటు విద్యుత్తు అందుతుందని కాళేశ్వరం లాంటి భారీ ప్రాజెక్టును నిర్మించుకొని తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడం జరిగిందని తెలిపారు. అలాగే రైతాంగ సమస్యలను పరిష్కరించుకొని, సీఎం కేసీఆర్ రైతును రాజులను చేశారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం శాంతిభద్రతల పై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు చట్టాల పై అవగాహన కల్పించడం జరిగిందని స్పష్టం చేశారు. రాష్ట్రం ఏర్పాటు అనంతరం అజ్ఞాతంలో ఉన్న మవోయిస్టులు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసి జీవనాన్ని కొనసాగిస్తున్నట్లు చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులకు ప్రజలు సహకరించి, ప్రశాంత వాతావరణాన్ని ఏర్పరుచుకోవాలని కోరారు. అనంతరం బలిమెల, కాళేశ్వరం పోలీస్ స్టేషన్లను టేకుమట్ల పోలీస్ స్టేషన్ నుండి హోమ ంత్రి ప్రారంభించారు. సమావేశంలో హౌసింగ్ బోర్డ్ చైర్మన్ కే దామోదర్, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఎంసి పసునూరి దయాకర్ జెడ్పిచైర్మన్ జక్కు శ్రీహర్షిని, కలెక్టర్ భవిష్ మిశ్రా, అడిషనల్ కలెక్టర్ దివాకర, ఐజి చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్పీ సురేందర్‌రెడ్డి, డిఎస్పీ రాములు, సీఐ వేణు చందర్, ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, సర్పంచ్ సరోత్తంరెడ్డి, ఎంపిటిసి ఆది సునిత రఘు, ఎస్సై చల్లరాజు, పోలీస్ సిబ్బంది ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.





## అవార్డుల సందడితో మురిసిన పల్లెలు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతమైన ఈ ములుగు జిల్లాలో సంక్షేమ అభివృద్ధి పథకాలు గ్రామ అభివృద్ధి కోసం సమిష్టి కృషి వల్ల జిల్లాను ప్రగతి పథంలో నిలిపేందుకు ప్రత్యేక గుర్తింపు సాధించుకుంటున్నామని, జిల్లా సర్వతో ముఖాభివృద్ధి కోసం గ్రామాల అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టి కృషితో పనిచేస్తున్నరని, కోవిడ్ సమయంలో జిల్లా అధికార యంత్రాంగం, పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది, వైద్యా, ఆరోగ్య శాఖ సిబ్బంది ఎంతో కృషి చేశారని జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణఆదిత్య అన్నారు. ఈ జిల్లా స్థాయి జతీయ పంచాయతీల అవార్డు ప్రక్రియ నిరంతరంగా ఉంటుందని గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని, అందుకు సర్పంచులు, కార్యదర్శులు ప్రణాళిక బద్ధంగా స్కూల్ బిల్డింగ్, సిసి రోడ్ల నిర్మాణం, నర్సరీలు, పల్లెప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు, వైకుంఠ ధామాలు, క్లీన్ అండ్ గ్రీన్, బాల్యవివాహాల నిర్మూలన, స్వచ్ఛభారత్ వంటి అంశాలతో ప్రజలతో సమన్వయం చేసుకుంటూ గ్రామాలను ప్రగతి పథంలో ముందు ఉంచుటకు నిర్విరామంగా కృషి చేయాలని, అప్పుడే జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో కూడా అవార్డులు పొందవచ్చని ఆయన అన్నారు. మేడారం మహా జాతర నిర్వహణలో పంచాయతీ సిబ్బంది, ప్రత్యేక అధికారులు ఎంతో కృషి చేసారని గుర్తు చేశారు. జిల్లా స్థాయిలో 9 అంశాలపై 27 అవార్డులు ప్రధానోత్సవం చేశామని తెలిపారు. 27 మంది అవార్డులు పొందిన వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో మీపై ఎక్కువ బాధ్యత ఉంటుందని పోటీతత్వం కూడా అలవర్చుకోవాలని ఆయన సూచించారు. గ్రామ కార్యదర్శులు విధులకు వాహనాలపై వెళ్లేటప్పుడు తలకు హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు. గ్రామాలలో ప్లాస్టిక్ నిర్మూలన కై ప్లాస్టిక్ డ్రైవ్ చేస్తూ రీసైకిలింగ్ చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అటవీ ప్రాంతమైనందున చెట్లను సంరక్షిస్తూ పర్యావరణాన్ని కాపాడుతూ భావితరాలకు పచ్చని చెట్లతో కూడిన స్వచ్ఛమైన ప్రకృతిని అందించాలని ఆయన కోరారు. జిల్లా స్థాయి జాతీయ అవార్డుల ప్రధానోత్సవం ఈ ప్రక్రియ నిర్విరామంగా కొనసాగుతుందన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం జిల్లా అధికారులు అందరూ నిరంతరం పర్యవేక్షణ చేస్తూ గ్రామాల అభివృద్ధి కోసం జిల్లా అధికారులు అందరు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ గ్రామాలలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా సాగేలా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రజలకు గ్రామ అభివృద్ధిపై అవగాహన కల్పించడం. ఈ అవార్డుల యొక్క ప్రత్యేకత అని వివరించారు. ఈనెల 30వ తేదీన రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రధానోత్సవం ఉంటుందని తెలిపారు.మన జిల్లా నుండి ఒక గ్రామ పంచాయతీకి రాష్ట్ర స్థాయి అవార్డు రానున్నాదని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచులు, కార్యదర్శులు జనాభాను బట్టి నివేదికలు రూపొందించుకున్నట్లయితే చేసిన పనులు డాక్యుమెంటరీ రూపంలో వీడియోలు, ఆడియోలు రూపొందించుకున్నట్లయితే వాటిని రాష్ట్రస్థాయికి, జాతీయ స్థాయికి పంపిస్తామని తెలిపారు. రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి అవార్డులు సాధించడానికి సమిష్టి కృషి అవసరమని ఆమె అభిప్రాయం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పేదరికం నిర్మూలన, ఆరోగ్యకరమైన, పిల్లల స్నేహ పూర్వక, మహిళా స్నేహ పూర్వక, క్లీన్ అండ్ గ్రీన్, సుపరిపాలన, నీటి సమృద్ధి, స్వయం సమృద్ధి, సామాజిక భద్రత వంటి కూడిన తొమ్మిది అంశాలలో ఎంపిక చేసిన గ్రామపంచాయితీలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గ్రామ సర్పంచులకు, కార్యదర్శులకు ఫీల్డ్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి, గోవిందరావుపేట ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లాపరిషత్ ఎంపీటీసీలు పాయం రమణ, తల్లాడ పుష్పలత, జెడ్పి సీఈఓ ప్రసన్న రాణి, డిఆర్డీఓ నాగపద్మజ, మండల ప్రత్యేక అధికారులు, డాక్టర్ అప్పయ్య, భాగ్యలక్ష్మి, తులా రవి, డిఈఓ జి.పానిని, డిపిఓ వెంకయ్య, డిఎల్పిఓ దేవరాజ్, ఎంపిటీసీలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, గ్రామ సర్పంచులు, కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ముగిసిన కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థుల ఉచిత శిక్షణా తరగతులు

**కొత్తగూడెం క్రైం, మార్చి 25 – ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్‌శాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయ దానికి విడుదల చేసిన నోటిఫికేషన్ ఆధారంగా జిల్లాలో అర్హత సాధించిన అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షల కోసం పోలీస్‌శాఖ తరుపన కొత్త గూడెంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్‌లో ఉచితంగా శిక్షనా తరగతులను ఏర్పాటు చేయడం జరిగింది. గత రెండు నెలలుగా శ్రీమేధ స్టడీ సర్కిల్ అధ్యాపక బృందంతో అభ్యర్థులకు ఈ శిక్షనా తరగతులను ఏర్పాటు చేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వినీత్ పాల్గొని మాట్లా డుతూ... పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవ చేయడం గొప్ప వరం అని అన్నారు. అన్ని దశలను దాటుకొని మెయిన్స్ పరీక్ష వరకు అర్హత పొందిన ప్రతీ ఒక్కరూ ఉద్యోగం సాధించాలని ఆకాంక్షించారు. ఎస్సై, కానిస్టేబుల్ ప్రిలిమ్స్, శారీరక దారుఢ్య పరీక్షలు ముగిశాక ఎక్కడా లేని విధంగా మెయిన్స్ ఎగ్జామ్ కోసం ప్రప్రథమంగా జిల్లాలోని అభ్యర్థుల కో సం ఉచిత శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న ప్రతీ ఒక్కరు కూడా ఉద్యోగం సాధించి జిల్లా పోలీస్‌శాఖలో పనిచేయడానికి వస్తే చాలా సంతోషంగా ఉంటుందని తెలియజేశారు. అనంతరం ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొన్న వంద మంది అభ్యర్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను అందించారు. ఉచిత శిక్షణ తరగతులను అందించడానికి ముందుకు వచ్చిన శ్రీమేధ స్టడీ సర్కిల్ చైర్మన్ శివప్రసాద్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ విజయబాబు, డీఎస్పీ రెహమాన్, శ్రీమేధ శివప్రసాద్, ఆర్ఐలు కామరాజు, సుధాకర్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## నిలువెల్లా నిర్లక్ష్యపు రోగం

(మొదటి పేజీ తరువాయి..)

ఎంజిఎంలో పసికూనల మార్పిడి కాదు శవాల మార్పిడి కూడా జరుగుతుందని వైద్య సిబ్బంది నిరూపించారు. మండల కేంద్రం వంగర గ్రామానికి చెందిన ఆశాడ పరమేశ్వర్(45) గత నాలుగు రోజుల క్రితం హన్మకొండ నుండి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా అర్ధరాత్రి 12గంటలకు ఆటో ఢీకొట్టి ప్రమాదానికి గురై అత్యవసర చికిత్స కోసం ఎంజిఎంకు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం 12గంటలకు మృతి చెందారు. పరమేశ్ మృతదేహం పోస్టుమార్టం నిమిత్తం ఎంజిఎం మార్చురీకి తరలించి అనంతరం తిరిగి మృతదేహాన్ని అంబులెన్స్‌లో పరమేశ్ స్వగ్రామానికి తీసుకువచ్చి దింపి వెళ్లారు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు మృతదేహం వద్ద రోదనలు చేసే క్రమంలో పరమేశ్ బదులు ఇంక ఎవరిదో శవం ఉండడంతో ఒక్కసారిగా ఆవాక్కైయ్యారు. ఈ సంఘటన చూసిన గ్రామస్తులు నివ్వరపోయి అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో తారుమారైన శవాన్ని తిరిగి ఎంజిఎంకు తరలించారు.

## జోరుగా మట్టి వ్యాపారం

(మొదటి పేజీ తరువాయి..)

ఈ విషయంపై కొంతమంది సదరు కాంట్రాక్టర్‌ను వివరణ కోరగా నేను ఎవరి అనుమతులు పొందాల్సిన అవసరం లేదని, మీకేమైనా ఆలోచన ఉంటే ఏమైనా చేసుకోండంటూ నిర్లక్ష్య సమాధానం చెపుతూన్నాడనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా పంచాయతీరాజ్‌శాఖ డివిజన్‌స్థాయి అధికారి దృష్టికి అక్రమ మట్టి త్రవ్వకాలపై తీసుకెళ్తే ఇదంతా మాములే కదా ఎందుకు రాదాంతం చేస్తున్నారని అంతా నాణ్యతతోనే పనులు జరుగుతున్నాయని ఇంతటితో ఈ విషయాన్ని వదిలేయాలంటూ నిర్లక్ష్యపు సమాదానం చెప్పి చేతులు దులుపుకుంటున్న తీరు చూస్తుంటే అధికారులకు విధుల పట్ల ఎంత శ్రద్ధ ఉందో ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పట్ల ఎంత పట్టుదల ఉందో అర్ధమవుతుందని ప్రజలు బహాటంగానే విమర్శస్తున్నారు. ఇలాంటి అధికారులకు ఉన్నతాధికారులు శాఖపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అందుకే కొంతమంది అధికారులు కాంట్రాక్టర్లు ఇచ్చే చేతివాటంలకు కక్కుర్తిపడి పనుల్లో నాణ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టకుండా పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేవిధంగా తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

**మట్టి త్రవ్వకాల్లో అనుమతులు ఉండాలి: తహశీల్దారు నాగేంద్రప్రసాద్**

ప్రైవేట్ వ్యక్తుల భూమిలో మట్టి త్రవ్వకాలు జరిపితే ప్రభుత్వ అనుమతులు పొందాలి. అనుమతుల్లేకుండా త్రవ్వకాలు జరిపితే శాఖపరమైన చర్యలు తీసుకుంటాం.

## తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగల భీభత్సం

**బంగారు నగలు ఎత్తుకెళ్లిన దొంగలు**



**మామునూర్ ప్రభాతవార్త మార్చి 25:**

ఇంట్లో ఎవరూ లేని సమయంలో మందస్తు ప్రణాలికతో భారీమొత్తంలో దొంగలు బంగారాన్ని ఎత్తుకెళ్లిన ఘటన శనివారం బొల్లికుంట గ్రామంలో చోటుచేసుకుంది. సంఘటనా స్థలానికి వరంగల్ క్రైం పోలీసులు మామునూర్ పోలీసులు తెలిపిన వివారాల ప్రకారం ఖిలావరంగల్ మండలం బొల్లికుంట గ్రామానికి చెందిన గోలుకోరు గోపి తన కుటుంబ సభ్యులతో బుధవారం వారి బంధువల దశదిన కర్మకు యాదగిరి గుట్టకు వెల్లగా ఇదే అదును చూసి దొంగలు పక్కాప్రణాలికతో ఇంటి తాళాలు పగల గొట్టి ఇంట్లో ఉన్న 29తులాల బంగారాన్ని ఎత్తుకెల్లారు. వారి ఇంటి తాళం పగల గొట్టి ఉండడంతో స్థానికులు ఇంటి యజమాని గోపికి సమాచారం ఇవ్వడంతో అతను వెంటనే పోలీసులకు తెలిపారని అన్నారు. వెంటనే క్లూస్ టీంతో పాటు వరంగల్ మామునూర్ పోలీసులు ఇన్స్‌పెక్టర్ వి.క్రాంతికుమార్ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. భీరువాలో ఉన్న వెండి రెండు లక్షల నగదు దొంగిలించ కుండా ఒక్క బంగారాన్నే తీసుకు వెళ్లారంటే ఇదేదో తెలిసిన వారి పనితనంగా భావిస్తున్నామని అయినా అన్ని కోణాల్లో ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రతి విద్యార్థి ఆంగ్లంపై పట్టుసాధించాలి

**నల్లబెల్లి, మార్చి 25, ప్రభాతవార్త**

ప్రపంచ దేశాలలో ఎక్కువగా మాట్లాడుకునే ఆంగ్లబాషపై ప్రతి విద్యార్థి పట్టు సాధించాలని నంది గామ సర్పంచ్ నాగులగాని సలేంద్ర నాగేశ్వర్‌రావు విద్యార్థులకు పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలోని కారుణ్యాజ్యోతి హైస్కూల్‌లో ప్రిన్సి పల్ మేరి ఉషారాణి, కరస్పాండెంట్ మరియాదాస్ అధ్యక్షతన ఇంగ్లీషు ఫెస్ట్ ఆంగ్లబాషా పండుగ కార్య క్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇంగ్లీషు పట్ల పట్టు సాధించి అన్నింటా రాణించాలని సూచించారు. అనంతరం ఆంగ్ల బాషలో విద్యార్థులు ఆయా రంగా లకు సంబందించిన విషయాలను తెలియజేయడం పట్ల పలువురు అభినందించారు. ఆంగ్లబాషలో మానవులకు హాని కలిగించే ఆహార పదర్థాలు, ఆరోగ్యాన్నిచ్చే ఆహార పదార్థాలకు సంబందించిన విషయా లను సారాంశాలను విదాన్యర్థులు మాట్లాడటంతో పలువురు హవాక్కా య్యారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన



విద్యార్థులకు ప్రశాంస పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంక టరెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**దుగ్గొండి, మార్చి 25, ప్రభాతవార్త**

ఉరివేసుకొని ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని జాఫర్‌పల్లి గ్రామంలో శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మృతుడి కుమారుడు మంచాల సురేష్ ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. జాఫర్‌పల్లి గ్రామానికి చెందిన మంచాల కుమారస్వామి (55) అనే వ్యక్తి మానసిక



పరిస్థితి బాగా లేనందున శనివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. ఇంట్లోకి వచ్చే సరికి మృతిచెందారన్నారు. కుమారుడు పోలీసుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ నవీన్‌కుమార్ సంఘటన స్థలం వద్దకు వెళ్లి శవపంచనామ జరిపి కేసు నమోదు చేశారన్నారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారన్నారు.

# నష్టపోయిన మొక్కజొన్న పంటల పరిశీలన

**దుగ్గొండి, మార్చి 25, ప్రభాతవార్త**

గత ఐదు రోజుల క్రితం అకాల వర్షాలకు పంటలు నష్టపోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పంట లు నష్టపోయిన రైతుకు ఎకరానికి రూపాయలు పదివేల చొప్పున రైతులకు ఇవ్వాలని ఆదేశాలను జారీ చేశారు. శనివారం మండలంలోని తిమ్మం పేట, చలపర్తి గ్రామాల్లో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు పంటలు నష్టపోయిన రైతు వద్దకు వెళ్లి పంటలను పరిశీ లించి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోడెం విద్యాసాగర్ మాట్లాడుతూ రైతులు ఎవరు కలత చెందవద్దన్నారు. ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అనంతరం వ్యవసాయ అధికారులు పంటలను పరిశీలి ంచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముదురకోల శారధకృష్ణ, ఏఇవో రాజేష్, దొనపాటి జనర్ధా న్‌రెడ్డి, కొక్కుల బిక్షపతి, తోటకూరి మల్లేషం, దొనపాటి ఈశ్వర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, సదా నందం, ఉపసర్పంచ్ గిన్నె భాస్కర్‌గౌడ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి విద్యార్థులకు సామాగ్రి పంపిణి



**చెన్నారావుపేట, మార్చి 25, ప్రభాతవార్త**

మండలంలోని ఉప్పం పల్లి ప్రభు త్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దాత పల్లెపోతు లక్ష్మీనర్సయ్య మరోసారి అండగా నిలిచారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పాఠశాల అభివృద్ధి కోసం మండలంలోని సూరిపల్లి గ్రామానికి చెందిన దాత లక్ష్మీనర్సయ్య ముందుకు వచ్చారు. ఈ మేరకు రూ.15వేల విలువైన సామాగ్రిని పాఠశాల హెచ్‌ఎం ఫ్లోరెన్స్‌కు అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో దాత లక్ష్మీనర్సయ్యను శాలువా కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం ఫ్లోరెన్స్ మాట్లాడుతూ వృద్దాప్యంలో ఉన్న లక్ష్మీనర్సయ్య ఇలాంటి సహకారం అందించడం గర్వకారణమన్నారు. కేవలం పాఠశాల విద్యార్థులకే కాక ఎంతో మంది పేదలకు, వృద్దులకు అండగా నిలిచాడన్నారు. ఇలాంటి దాతను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అలాగే పాఠశాలకు అందించిన సమాగ్రిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమారాణి, రమణారావు, శ్రీనివాస్, సంతోష్‌కుమార్, బాలాజీరావు, మమత, రవికుమార్, మాధవి, ఉదయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# గ్రామపంచాయతి సిబ్బందికి సన్మానం

**చెన్నారావుపేట, మార్చి 25, ప్రభాతవార్త**

మండలంలోని కాల్‌నాయక్‌తండా గ్రామంలో పంచాయతీ సిబ్బందిని శనివారం సన్మానించారు. జాతీయ పురస్కారాల్లో భాగంగా కాల్‌నాయక్‌తండా గ్రామం ఉత్తమ పురస్కారాన్ని అందుకుంది. 9 అంశాల్లో గ్రామ పంచాయతీ వంద శాతం పనులు పూర్తి చేసి ముందు నిలిచింది. ఇందుకు గాను మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్ రజిత, పంచాయతీ కార్యదర్శి వికాస్‌లు అవార్డుతో పాటు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. కాగా ఈ ఘనత సాధించడంలో పంచాయతీ సిబ్బంది బాదావత్ తిరుపతి, బానోతు భద్రు, బానోతు ఈరులు ఎంతో కృషి చేశారు. ఈ మేరకు వారిని కార్యాలయంలో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వికాస్, బీఆర్ఎస్ గిరిజన మండల నాయకుడు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పెద్ది కృషితో అభివృద్ధి పథంలో గ్రామాలు

**నల్లబెల్లి, మార్చి 25, ప్రభాతవార్త**

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కృషితో నియోజక వర్గంలోని అన్ని గ్రామాలు అభి వృద్ధి పథంలో ముందుకు దూసుకు పోతున్నాయని నారక్కపేట సర్పంచ్ వక్కల మల్లక్క పేర్కొన్నారు. మండలంలోని నారక్క పేట గ్రామంలో శనివారం 30లక్షల రూపాయల నిధులతో అంతర్గత సీసీ రోడ్డు పనులను సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ఎమ్మెల్యే పెద్ది చొరవతో గ్రామానికి 35లక్షల రూపాయలు అభివృద్ధి పనులు కోసం మంజూరి అయ్యాయని తద్వారా గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి కేసిఆర్ అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలు గ్రామంలో రాజకీ యాలకు అతీతంగా ప్రజలకు అందుతున్నాయని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఓదెల విజయలక్ష్మి, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కారుకూరి శ్రీనివాస్, మాజీ ప్రజాప్రతినిదులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# తహసీల్దార్ కార్యాలయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన

**నల్లబెల్లి, మార్చి 25, ప్రభాతవార్త**

నల్లబెల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం తహసీల్దార్ దూలం మంజుల కార్యాలయ సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మంజుల మాట్లాడుతూ ఇటీవల తనతో పాటు సిబ్బందిపై కొంత మంది వ్యక్తులు అనుచిత వాఖ్యలు చేయడంతో పాటు నానా దుర్భాషలాడి భయభ్రాంతులకు గురి చేశారని మరుసటి రోజు కవాలనే అధికారులను ఇబ్బందికి గురి చేయడం కోసం క్రిమీ సంహారక మందుతో అలజడి సృష్టించిన సంఘటనపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని ఆమె తెలియజేశారు. ఈ సంఘటనలకు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఇఏ ఉద్యోగ సంఘాల నాయకులు జిల్లా ప్రెసిడెంట్ కృష్ణప్రసాద్, కార్యదర్శి ఎండి.యాకుబ్‌తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# ఉత్తమ గ్రామపంచాయతీలకు అవార్డుల ప్రధానం

**- పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది**

**నర్సంపేట, మార్చి 25, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డుల్లో నర్సంపేట మండలంలోని గ్రామాలు ఎంపిక కాబడిన సంద ర్భంగా నిర్వహించిన ఉత్తమ గ్రామపంచాయతీలకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్వన్‌రెడ్డి పాల్గొని వారికి అవార్డులను అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసి గ్రామాలను అన్ని విధాలా సుందరంగా తీర్చిదిద్ది, అభివృద్ధి పరిచేందుకు సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు ప్రతి ఒక్కరు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే విధంగా ప్రతి ఒక్కరం ఇదే స్పూర్తితో పని చేయాలని అందుకు సంబంధించిన అన్ని విధాల ప్రోత్సహిస్తూ, నిధులను సమకూర్చి సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు, ఎంపిడివో, ఎంపిపి, మండల పార్టీ అధ్యక్షులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో రైతు మృతి

**పాలకుర్తి, మార్చి25 ప్రభాతవార్త :**



విద్యుత్ తీగను గమనించకుండానే వరిపొలానికి యూరియా వేసేందుకు వెళ్లిన రైతు బాలబోయిన నాగరాజు(30) ప్రమాద వశాత్తు కాళ్లకు విద్యుత్ తీగ తగిలి అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన శనివారం మండలంలోని చెన్నూరు గ్రామంలో జరిగింది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు నాగరాజు తన వరిపొలం సాగు చేశాడని, పొలంలో యూరియా చల్లేందుకు పొలంలోకి దిగుతుండగా విద్యుత్ తీగ కాళ్లకు తగలగా అక్కడికక్కడే మృతిచెందాడని మృతుడి భార్య కోమలత ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ యాకూబ్ హుస్సేన్ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# భార్య మందలించిందని భర్త ఆత్మహత్య

**స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి25 ప్రభాతవార్త :**



భార్య మందలించిందని భర్త పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తానేదార్ పల్లి గ్రామంలో జరిగింది. సీఐ రాఘవేందర్ కథనం ప్రకారం సదరు గ్రామానికి చెందిన రాగుల రమేష్ (38) రాగుల స్వప్నతో 2004లో వివాహం జరిగింది. వారి దాంపత్య జీవితంలో వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడు రమేష్ తన కుటుంబాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా కూలిపనికి వెళ్లడం లేదని ఇంట్లో భార్యభర్తలకు తరుచూగొడవలు జరుగుతుండేవని, శుక్రవారం సాయంత్రం మద్యం తాగి ఇంటికి వచ్చిన రమేష్‌ను భార్యస్వప్న మద్యం తాగి ఇంటికి ఎందుకు వచ్చావని మందలించడం జరిగిందన్నారు. దీంతో మనస్థాపం చెందిన రమేష్ రాత్రి ప్రాంతంలో ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగగా గమనించిన భార్య స్వప్న, అన్నకొడుకు శివకుమార్ కలిసి రమేష్‌ను 108ఆంబులెన్స్‌లో ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతిచెందాడని తెలిపారు. మృతుడి అన్న రాగుల రాజయ్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

**JAYAMUKHI COLLEGE OF PHARMACY**
**(Approved by AICTE & PCI, Affiliated to KU) Narsampet, Warangal.**

Jayamukhi College of Pharmacy is looking for experienced candidates for the following posts. Interested candidates may mail with details with-in 7 days.

**PRINCIPAL/PROFESSORS/ASSOCIATE PROFESSORS/ASSISTANT PROFESSORS For B.Pharm. / Pharm.D./ M.Pharm. Pharmaceutics, Pharmacology, Pharmacy Practice & Pharm.D**

**Qualifications as per AICTE/PCI Norms**

Email: jcpn.ku@gmail.com **-Principal**




# ఎస్సీ వర్గీకరణకై 31న కలెక్టరేట్ కార్యాలయాల ముట్టడి

**-మంద కుమార్ ఎంఎస్‌పి**

**ఉమ్మడి జిల్లా ఇంచార్జి**

*గోవిందరావుపేట ప్రభాతవార్త:*

ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని డిమాండ్ చేస్తూ ఎంఎస్పి ఆధ్వర్యంలో ఈనెల 31న జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల ముట్టడిని నిర్వహిస్తున్నట్లు ఎంఎస్పీ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంద కుమార్ అన్నారు. శనివారం మండలంలోని పసర గ్రామంలో ఎంఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ నిర్వహించి, తీరుతామని బిజెపి పార్టీ నాయకులు అధికారంలోకి వచ్చాక మాదిగలను మోసం చేస్తున్నారని అన్నారు. గత 29 సంవత్సరములుగా మందకృష్ణ ఆధ్వర్యంలో




అనేక రూపాల్లో వర్గీకరణ కోసం ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అంతేకాక అనేక సామాజిక సమస్యల పరిష్కారం కోసం కూడా పోరాడి సాధించుకున్నామని అన్నారు. మహాజన సోషలిస్టు పార్టీ పిలుపుమేరకు ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 31న కలెక్టరేట్ కార్యాలయాల ముట్టడిని మాదిగలు, ప్రజలు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఓ ఎంఎస్పీ ములుగు జిల్లా ఇన్చార్జి ఇరుగుపైడి రాష్ట్ర నాయకులు నెమలి నరసయ్య, నాయకులు జన్ను రవి, మడిపలి శ్యాంబాబు, బలరాం, రవీందర్‌బాబు, రాము, శ్రీకాంత్, వెంకటేష్, సమ్మయ్య, స్వామి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మా కొలువులు మాకు కావాలి: రావు పద్మ

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*



కోటి ఆశలతో రేయింబగళ్లు ఎంతో కష్టపడి చదువుకున్న యువతను ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర ఆవేదనకు గురి చేసిందని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. శనివారం టిపిసిఎస్సీ పేపర్ లీకేజీని నిరసిస్తూ మా కొలువులు మాకు కావాలి అనే నినాదంతో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎంపి బండి సంజయ్‌కుమార్ చేపట్టిన నిరుద్యోగ మహాధర్నా కార్యక్రమంలో హనుమకొండ జిల్లా చెందిన నాయకులు పాల్గొని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బిఆర్ఎస్ ప్రభుత్వ అరాచక పాలనకు చరమ గీతం పాడాలని, నిధులు, నియమకాలు, నీళ్ల అనే మోసపూరిత వాగ్దానాలు చేసి ఏ ఒక్కటి సరిగ్గా అమలు పర్చని ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ బచావో సదస్సుని జయప్రదం చేయండి

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*



తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో పాలన కొనసాగుతుంది కాబట్టి మార్చి 26న హనుమకొండ హరిత కాయతీయ హోటల్‌లో ఉదయం 10గంటలకు తెలంగాణ బచావో సదస్సుని నిర్వహిస్తున్నాం కాబట్టి తొలిదశ మలిదశ తెలంగాణ ఉద్యమకారులు యువత విద్యార్థులు, మేదావులు, కార్మికులు పెద్ద ఎత్తున సదస్సుకు హాజరై విజయవంతం చేయాలసి సదస్సు నిర్వాహకులు ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం ప్రస్తుతం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలపై ఆకునూరు మురళి ప్రొఫేసర్ కోదండరాం, ప్రొఫేసర్ తిరుమలి విమలక్క, రగు, కాళీ ప్రసాద్, ప్రొఫేసర్ శ్రీనివాస్, పృథ్వీరాజ్‌యాదవ్, విటల్, తదితరులు సదస్సులో పాల్గొని వివిధ అంశాలపై ప్రసంగిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దారం జనార్ధన్, పుల్లూరు సుధాకర్, జగదీశ్వర్, ప్రసాద్, సోమరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగారులకు అసౌకర్యం లేకుండా చూడాలి: సీఎండి

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ*

విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది కృషి చేసి ఉన్నత సేవలను అందించాలని సీఎండి అన్నమనేని గోపాల్‌రావు అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో  ఆయన మాట్లాడుతూ వినియోగదారులతో ఇంటరాక్షన్ అయ్యి వారికి ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. గ్రామాల దత్తత తీసుకున్న వాటిలో విద్యుత్ సమస్యలు లేని గ్రామాలే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అకాల వర్షాల వలన అప్రమత్తంగా ఉండాలన్నారు. వీధి హెడ్ క్వార్టర్స్ ఉండాలన్నారు. కాలిపోయిన పని చేయని మ ఈటర్లను మార్చాలన్నారు. విద్యుత్ బిల్లులు వసూళ్ల చేయాలన్నారు. రాని బకాయిలు ఉన్న చెడల సర్వీసులను తాత్కళికంగా నిలిపివేయాలన్నారు. ఆ శాఖ డైరెక్టర్లు, అధికారులు, పాల్గొన్నారు.

## తిమ్మాపురం గ్రామంలో వైద్య శిబిరం

*మంగపేట రూరల్ ప్రభాతవార్త:*



బ్రాహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో న్యూట్రిషన్ కిట్ల పంపిణీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బ్రాహ్మణపల్లి పరిధలో ఉన్న తిమ్మాపురం గ్రామంలో డాక్టర్ కారం నిఖిల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో గర్భినీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు, బీపీ, షుగర్ పేషెంట్లకు, మిగతా వ్యాధిగ్రస్తులకు 35 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బ్రాహ్మణపల్లి పరిధిలో ఉన్న గ్రామాల్లో నుంచి వచ్చినటువంటి గర్భిణీ స్త్రీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి న్యూట్రిషన్ కిట్లు డాక్టర్ కారం నిఖిల్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సీతారావమ్మ, ఆశా కార్యకర్తలు రాణి, పూలమ్మ, సులోచన, నాగమణి, లక్ష్మీబాయి, బ్రాహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది నర్స్ మౌనిక, ఏఎన్ఎం అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మొద్దుల గూడెంలో ఐసిడిఎస్ పోషణ పక్షం

*గోవిందరావుపేట ప్రభాతవార్త:*

గోవిందరావుపేట మండలంలోని మొద్దుల గూడెం గ్రామంలో అంగన్వాడీ సెంటర్‌లో శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ కళావతి మాట్లాడుతూ.. చిరుధాన్యాలు తీసుకోవడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి అధికంగా సమకూరుతుందని అన్నారు. ఈ విషయాన్ని కిషోర్ బాలికలు గ్రహించాలని అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. చిరుధాన్యాలలో విటమమిన్ సి అధికంగా ఉండడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఎదుగుదల ఉంటుందని అన్నారు. చిరుధాన్యాల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, పోషణ పక్షం ద్వారా వారికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరికి చిరుధాన్యాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం పరిశుభ్రతపై కూడా పిల్లలకు పూర్థిస్థాయిలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడబ్ల్యూటిఎస్ రజిత, సునీత, విజయ, ఎన్ఎం సంపూర్ణ, ఆశ, నాగలక్ష్మి, కేర్ ఇండియా సిఆర్పిఎస్ సాయి, ప్రియ, రూప్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ సార్ మా పంటలకు పరిహారం ఇప్పించండి

**రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు పల్ల బుచ్చయ్య**

*ములుగు, మార్చి 25, ప్రభాతవార్త :*

ఇటీవల కురిసిన వడగండ్ల వానతో పంటలు తీవ్రంగా నష్టపోయామని, దయతో మాకు నష్టపరిహారం ఇప్పించాలని వెంకటాపూర్ మండల రైతులు ములుగు జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్యను కోరారు. వెంకటాపూర్ రైతు బంధు సమితి జిల్లా కమిటీ సభ్యులు కూరేళ్ల రామాచారి, పీఏసీఎస్ చైర్మన్, కె. కుమార స్వామి ఆధ్వర్యంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌లతో కలిసి వెంకటాపూర్ మండల రైతులు జిల్లా కలెక్టర్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము నిరుపేద రైతులమని, అకాల వర్షాల కారణంగా మిర్చి, మొక్కజొన్న, వరి పంటలు తీవ్రంగా నష్టపోయామని తెలిపారు. ఈదురు గాలులతో కూడిన వర్షం దానికి తోడు రాళ్లు పడటంతో పంటలు దెబ్బ తిన్నాయని అన్నారు. ఆరుగాలం శ్రమించిన పండించిన పంటలు చేతికొచ్చే సమయంలో వర్షాలతో పాడవడంతో తాము తీవ్రంగా నష్టపోయామని వారు కలెక్టర్‌తో ఆవేదన చెందారు. కలెక్టర్ ను కలిసిన వారిలో కె. పురుషోత్తం, పి. యాదగిరి, టి. దేవేందర్, కె. సాంబయ్య, రెడ్డి శంకరయ్య తదితరులు ఉన్నారు.

## ఈదురు గాలులు, వడగండ్ల వానకు కూలిన ఇళ్లు

**ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**

*వెంకటాపూర్, మార్చి 25, ప్రభాతవార్త :*

ఇటీవల కురిసిన అకాల వర్షానికి, ఈదురు గాలులకు మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలోని ఎస్‌వి కాలనీలో లావుడియా ప్రేమ్‌సింగ్-సమ్మక్కల ఇళ్ల రేకులు లేచిపోయి గోడలు కూలిపోయాయి. ఈ మేరకు వారు తమను ఆదుకోవాలని ప్రభాతవార్త ద్వారా జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులకు విజ్ఞప్తి చేశారు. కూలీ నాలీ చేసుకునే తాము రేకులతో ఏర్పాటు చేసుకున్న ఇళ్లు వర్షం, గాలి వాన బీభత్సం కారణంగా ఇళ్లు ధ్వంసమైందని వారు తెలిపారు. అధికారులు స్పందించి తమకు ఆర్థిక సహాయం అందించి ఇళ్ల నిర్మాణానికి సహకరించాలని వారు జిల్లా కలెక్టర్‌ను వారు కోరారు .

## మంత్రి చేతుల మీదుగా అవార్డు తీసుకున్న సర్పంచ్ పెండ్లి రాజు

*నడికూడ,ప్రభాతవార్త:*

జాతీయ పంచాయతీ అవార్డు పురస్కారాల్లో భాగంగా హన్మకొండ జిల్లా నడికూడ మండలంలోని రామక్రిష్టాపూర్ గ్రామ సర్పంచ్ పెండ్లి రాజు పవర్ టీ ఫ్రీ విలేజి పురస్కారం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్,జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా తీసుకున్నారు.వీరితో పాటు నడికూడ ఎంపిపి మచ్చ అనసూర్య,ఎంపిఓ అఫ్జల్ ఉన్నారు.అవార్డు గ్రహీత సర్పంచ్ రాజును,పంచాయతీ కార్యదరి ్శని అభినందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పెండ్లి రాజు సంతోషం వ్యక్తం చేశారు.అదే విదంగా వరికోల్ గ్రామ సర ్పంచ్ సాదు నిర్మల జిల్లా స్థాయి పురస్కారాల్లో భాగంగా మూడు భహుమతులు అందుకోవడం జరిగింది.

# గ్రామాలు మరింత అభివృద్ధి దిశలో పయనించాలి

## - మంత్రి ఎర్రబెల్లి



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

గ్రామాలు పట్టణాలకు ధీటుగా మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని గ్రామీణ మంచినీటి సరఫరా, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం ఏప్రిల్ 24వ జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ 9 వివిధ కేటగిరిలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి అవార్డులు అందించారు. హనుమకొండ, వరంగల్ జిల్లాలోని 54 గ్రామ పంచాయతీలకు ఈ అవార్డులు ఇచ్చామన్నారు. స్థానిక పరిపాలనలో పంచాయతీల పనితీరు మెరుగు పరచడానికి వారిని ప్రోత్సహించడానికి అవార్డులు ఉపయోగపడుతాయన్నారు. పంచాయతీల మధ్య సర్పంచ్‌ల మధ్య పోటీతత్వాన్ని పెరిగి మరింత అభివృద్ధి జరిగేలా సంకల్పం. వివిధ ప్రమాణికల సూచికల ఆధారంగా ఉత్తమ గ్రామ పంచాయతీలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. పేదరికం లేని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండుసుధారాణి, ఎంపిపిలు, జడ్పిటిసిలు, సర్పంచ్‌లు, అడీషనల్ కలెక్టర్లు, డీఆర్‌డీవోలు, ఎంపిడివోలు, ఎంపివోలు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# హమాలీలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వం సంక్షేమ పథకాలు హమాలీలకు అమలు చేయాలని సిఐటియు హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ కోరారు. ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం హనుమకొండలోని ఏకశిల పార్కు వద్ద సిఐటియు వరంగల్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హమాలీ కార్మికుల ధర్నా జరిగింది. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని హమాలీ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని సిఐటియు జిందాబాద్, ఐకేపి హమాలీలకు ప్రభ్వుమే బిల్లులు చెల్లించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం.సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్న బిజెపి ప్రభుత్వం



రాయపర్తి, మార్చి 25, ప్రభాతవార్త

ప్రశ్నించే గొంతుకను అనిచివేస్తూ భారతీయ జనతా పార్టీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యానాయక్, మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం హయాంలో జరిగిన వేలకోట్ల అవినీతిని ప్రశ్నించిన ఏఐసిసి అధినేత, రాహుల్ గాంధీపై కుట్రపూరితంగా అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశ సంపదనంతా తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌కే తరళిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కడం లక్ష్యంగా రాహుల్‌గాంధీపై అక్రమ కేసులు పెట్టడం సరైంది కాదన్నారు. ఆధానితో చేతులు కలిపి వేల కోట్ల పెట్టుబడులు పెడుతూ దేశాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రశించిన వారిపై అనర్హతల వేటువేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్నాని అన్నారు. జరుగుతున్న పరిణామాలను దేశ ప్రజలు గమనిస్తున్నారని రాభోయే ఎన్నికల్లో బిజెపి పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వమ్మద్ మహమూద్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అఫ్రోజ్ ఖాన్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు భగవాన్, పిఎసిఎస్ డైరెక్టర్ కుంట రమేష్‌యాదవ్, టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్, పెర్కవేడు గ్రామ అధ్యక్షులు తీగల సాయిలు, గట్టికల్ గ్రామ అధ్యక్షులు నర్సింహుల రామ్మూర్తి, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, మహేందర్‌రెడ్డి, మచ్చ నీలయ్య, విజయ్, నాయక్, పీరని మారయ్య, రాయపర్తి ఉపాధ్యక్షులు కుంట రాజు, యూత్ నాయకులు మునావత్ వెంకట్, గారే మదు, రమేష్, సురేష్, దయాకర్, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయపర్తి అంగడి వేలం ఖరారు

రాయపర్తి, మార్చి 25, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రతి గురువారం నిర్వహించే వారాంతపు అంగడి వేలం పాటను శనివారం ఎంపివో తుల రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించగా మూడు లక్షల 15 వేలకు ఖరారు అయిందని సర్పంచ్ గారే నర్సయ్య తెలిపారు. ముందుగానే వేలం పాటకు 18మంది పటాదారులు పాల్గొనగా బహిరంగ వేలంలో మూడు లక్షల 16వేలకు వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామానికి చెందిన చిన్నాల భద్రాద్రి దక్కించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఐత రాంచందర్, కార్యదర్శి గుగులోతు అశోక్, వార్డు మెంబర్లు పోగులకొండ వేణు, నూనె అనిల్, లావణ్య, లక్ష్మి, బిల్ కలెక్టర్ రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధిహామి పనులను పరిశీలించిన సర్పంచ్

రాయపర్తి, మార్చి 25, ప్రభాతవార్త



మండలంలోని బురహాన్‌పల్లి గ్రామములో జరుగుతున్న ఉపాధిహామి పనులను స్థానిక సర్పంచ్ సుదుల దేవందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్నందున కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.




# అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే చల్లా

## - జడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి

సంగెం, మార్చి 25 ప్రభాతవార్త :



పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రజల హృదయాల్లో అభివృద్ధి ప్రధాతగా నిలిచిపోయారని సంగెం మండల జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి ప్రశంసించారు. సంగెం మండల పరిధిలోని ముమ్మిడివరం శివారులోగల ఎలూర్ రంగంపేట చెరువు మత్తడిపై నూతన సీసీరోడ్డుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.2.80కోట్ల నిధులు విడుదల చేసిన సందర్భంగా జడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి పంచాయతీ అధికారులతో కలిసి శనిఆరం రంగంపేట చెరువు మత్తడి శిథిలమైన సీసీరోడ్డును పరిశీలించారు. ఈసందర్భంగా జడ్పీటీసీ విలేరులతో మాట్లాడుతూ ప్రమాదకరంగా మారిన సీసీరోడ్డును ఎమ్మెల్యే ధర్మారెడ్డి పరిశీలించిన పిమ్మట హామీ ఇచ్చిన మేరకు రూ.2.80కోట్ల నిధులను మంజూరు చేయడంపట్ల స్థానిక మండల ప్రజలు హర్షం వ్యక్తంచేశాన్నారు. త్వరలోనే పనులు చేపడుతామని ఆయన తెలిపారు. జిల్లాలో పరకాల నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి దశలో ప్రథమస్థానంలో నిలిపారని, అందుకు నియోజకవర్గ ప్రజలు ధర్మారెడ్డికి రుణపడి ఉంటారన్నారు. ప్రతి మారుమూల గ్రామాలు, తండాలకు సీసీరోడ్డు, తార్‌రోడ్డు నియోజకవర్గంలో 164గ్రామపంచాయతీలకు జాతీయు ఉత్తమ పురస్కారా అవార్డులు సర్పంచ్‌లు తీసుకున్నారంటే దానికి రథసారథులు అవార్డుల అభివృద్ధికి ప్రధాతలు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి దయాకర్‌రావు, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అని ఆయన కితాబిచ్చారు. కార్యక్రమంలో ముమ్మిడివరం గ్రామసర్పంచ్ ఇజ్జగిరి స్వప్న అశోక్, పంచాయతీరాజ్ శాఖ ఎస్సీ రఘువీరారెడ్డి, ఇఇ శంకర్, డీఈ జ్ఞానేవ్వర్, ఇరిగేషన్ ఇఇ తదితర నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ బచావో సదస్సును జయప్రదం చేయండి

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 25 ప్రభాతవార్త :

తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో పాలన కొనసాగుతుందని ఈనెల 26న హన్మకొండ హరిత కాకతీయ హోటల్‌లో ఉదయం పదిగంటలకు తెలంగాణ బచావో సదస్సును నిర్వహిస్తున్నట్లు తొలిదశ లిదశ తెలంగాణ ఉద్యమకారులు యువత విద్యార్థులు, మేధావులు, కార్మికులు పెద్దఎత్తున సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని సదస్సు నిర్వాహకులు ప్రొఫెసర్ కూరపాటి వెంకట్‌నారాయణ విజ్ఞప్తిచేశారు. తెలంగాణ రాష్ట్రం ప్రస్తుతం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలపై ఆకునూరు మురళి ప్రొఫెసర్ కోదండరాం ప్రొఫెసర్ తిరుమలి విమలక్క, రఘు,కాళీ ప్రసాద్, ప్రొఫెసర్ శ్రీనివాస్, పృధ్వీరాజ్ యాదవ్, విఠల్ తదితరులు సదస్సులో పాల్గొని వివిధ అంశాలపై ప్రసంగిస్తారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దారం జనార్దన్, పుల్లూరు సుధాకర్, జగదీశ్వర్ ప్రసాద్, సోమ రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్ అనర్హతపై మండిపడ్డ దొంతి



**నర్సంపేట, మార్చి 25, ప్రభాతవార్త**
భారతదేశంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్రమోడీ ప్రభుత్వం నేడు అఖిల భారత కాంగ్రెస్ నాయకులు వాయ్‌నాడ్ ఎంపీ రాహుల్‌గాంధీని పార్లమెంట్ సభ్యత్వం మీద అనర్హత వేటు వేయడాన్ని నర్సంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ నేడు చీకటి రోజని ఇలాంటి రాజకీయ కుట్రలతో నరేంద్ర మోడి దురహంకారాన్ని ప్రదర్శిస్తున్నారని ఒక సమావేశంలో దేశంలో గుజరాత్ రాష్ట్రం నుండి వచ్చిన నీరవ్ మోదీ, లలిత్‌మోదీ లాంటి వాళ్లు దేశంలో లక్షల కోట్ల రూపాయలు ప్రజల సొమ్ము బ్యాంకుల నుండి రుణాలుగా తీసుకొని ఎగ్గొడుతుంటే నరేంద్రమోడీ గుజరాత్ నుండి ప్రధాని అయ్యి ఏం చేస్తున్నారని ఈ మోదీలు అందరు దేశాన్ని ప్రజలను మోసం చేస్తున్నారని మాట్లాడితే ఒక వ్యక్తి ద్వారా కేసులు పెట్టించి నిన్న సూరత్ కోర్టులో తమ వ్యక్తికి అనుకూలంగా న్యాయ వ్యవస్థను అడ్డు పెట్టుకొని తీర్పును సానుకూలంగా మార్చుకొని రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించారు. సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేసుకునే అవకాశం ఉండగానే వెంటనే పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేసి అప్పటికప్పుడు అనర్హత వేటు వేయడం వెనుక రాజకీయ కుట్ర దాగుందని రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు సుమారు 4వేల కిలో మీటర్ల పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను తెలుసుకొని నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వం వలన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద బిజెపి ప్రభుత్వం అంబానీ, ఆదానీలకు ఈ దేశ సంపద ప్రభుత్వ రంగ సంస్థలు దారాదత్తం చేస్తుందని సీబీఐ, ఈడీ లాంటి సంస్థలను తమ ఆధీనంలో పెట్టుకొని ప్రశ్నించే వారి మీద ప్రయోగిస్తున్న విషయాలను ప్రజలకు మీడియా ముందు ఆధారాలతో సహా వివరించిన విషయం పార్లమెంట్ సమావేశాలలో బిజెపి ప్రభుత్వం నరేంద్రమోడీకి అంబానీ, ఆదానీలకు ఉన్న ఆర్థిక ఒప్పందాల గురించి పార్లమెంట్ సాక్షిగా రాహుల్‌గాంధీ మాట్లాడుతుంటే ప్రజల నుండి రాహుల్‌గాంధీకి వస్తున్న మద్దతు సహించలేని నరేంద్రమోడి ఎలాగైనా రాహుల్‌గాంధీ గొంతు పార్లమెంట్‌లో వినపడకూడదని దురుద్దేశంతో వారి సభ్యత్వం రద్దు చేసి అనర్హత వేటు వేయడం దుర్మార్గమని గడిచిన 9 సంవత్సరాలలో ఏనాడు మీడియా సమావేశం నిర్వహించే ధైర్యం లేని నరేంద్రమోడీ మనకు ప్రధానిగా ఉండడం దౌర్భాగ్యమని ప్రశ్నించే వారి మీద అక్రమ కేసులు పెట్టించి బిజెపి ప్రభుత్వం భయభ్రాంతులకు గురి చేస్తుందని, రాజ్యాంగానికి రక్షణ లేదని ఎందరో ఆర్థిక నేరస్తులకు కొమ్ము కాస్తున్న బిజెపి ప్రభుత్వం ఎలాంటి నేరం చేయని రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వం మీద అనర్హత వేటు వేయడాన్ని దేశ ప్రజలు గమనిస్తున్నారని రాభోయే రోజుల్లో నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యేపెద్ది



**నెక్కొండ, మార్చి 25, ప్రభాతవార్త**
గ్రామాలకు అన్ని సౌకర్యాలను కలుగ చేసి పట్టణాలకు దీటుగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలలోని దీక్షకుంట్ల గ్రామంలో ఆత్మీయన సమ్మేళనం నెక్కొండ మండలంలోని పది గ్రామాలతో విజయవంతగా నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా మనం గర్వించాలి. ఈ ప్రాంత ప్రజలకు ఏ కష్టమొచ్చిన అందుబాటులో ఉండి అండగా నిలబడుతున్న చాటడంత చేసి బారడెంత చెప్పుకుంటున్న ప్రతిపక్షాలు నాలుగే గండ్లుగా ఎక్కుడున్నాయన్నారు. మనదంతా ఒకే కుటుంబం. అభివృద్ధే మన లక్ష్యం, గతానికి ప్రస్తుతానికి అభివృద్ధిలో తేడాను మీరే గమనించాలన్నారు. డిమాండ్ ఉన్న ప్రతీ గ్రామంలో తండాలో లింకేజ్ అంతర్గత రోడ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమేష్, జడ్పిటిసి సరోజ హరికిషన్, మండల పార్టీ అధ్యక్షులు సంగాని సూరయ్య, నర్సంపేట, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్, యాదవ్, నెక్కొండ పట్టణ అధ్యక్షుడు కొణిజేటి బిక్షపతి, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, సూరం రాజిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఇతర ప్రజాప్రతినిధులు మండల నాయకులు, క్లస్టర్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫాస్ట్ ఫుడ్‌ను తినకండి అనారోగ్యాన్ని కొని తెచ్చుకోకండి

**నల్లబెల్లి, మార్చి 25, ప్రభాతవార్త**
ఫిజ్జలు, బర్గర్లు, కాలం చెల్లిన ఫాస్ట్ ఫుడ్ పదార్థాలను తింటూ అనారోగ్యాన్ని కొని తెచ్చుకోకూడదని లెంకాలపల్లి సర్పంచ్ మేకల లక్ష్మి పాఠశాల విద్యాకమిటి చైర్మన్ మోటపోతుల నరేష్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని లెంకాలపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఐసిడిఎస్, అంగన్‌వాడీ, ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించి పోషకాహారంతో కలిగే లాభాలకు సంబందించిన అవగాహన కార్యక్రమాన్ని విద్యార్థుల కోసం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చిన్ననాటి నుండి పౌష్టికాహారం తీసుకుంటేనే బాలబాలికలు ఆరోగ్యంతో ఎదుగుతారని వీటితో పాటు తృణదాన్యాలు పజొన్నలు, సజ్జలు, రాగులు, కొర్రలు, ఊదలు, అండ్రు కొర్రలు, తరుచు భూజించినట్లయితే సంపూర్ణ ఆరోగ్యంతోని ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. ఇలాంటివే తప్పాఫాస్ట్ ఫుడ్ లాంటి ఆరోగ్య పదార్థాలు తీసుకుంటే మనకు మనమే పిల్లల అనారోగ్యానికి బాటలు వేసిన వాళ్లమవుతామని వారు సూచించారు. అనంతరం తృణ దాన్యాలతో చేసిన వంకాలను విద్యార్థులకు అందజేశారు. ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఆకుల సునిత, ఆయాలు కొత్తపెల్లి రజిని, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పగిలిన పైప్‌లైన్... ఎగిసిపడుతున్న నీళ్లు

**ఖానాపురం, మార్చి 25, ప్రభాతవార్త**
మిషన్ భగీరథ పైప్‌లైన్ పగలడంతో రహదారి మొత్తం నీళ్ల మయమై వాహనాల రాకపోకలు స్థంబించి పోయాయి. మండల కేంద్రంలోని రైస్‌మిల్లుల వద్ద శనివారం పైప్‌లైన్ పగిలిపోవడంతో పెద్ద ఎత్తున నీళ్లు ఎగిసిపడుతూ సుమారు గంట సేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయినా కూడా భగీరథ అధికారులు పట్టించుకోకుండా నీటిని అలాగే వదిలేశారు. పలుమార్లు పైప్‌లైన్ పగిలి రైతుల ధాన్యాలు కొట్టుకుపోయినా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు అవుతున్నా భగీరథ అధికారులు ఏమాత్రం పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఒకటి రెండు సార్లు పగిలితే ఏదో ప్రమాధవశాత్తు పగిలింది అనుకోవచ్చు కానీ నెలలో రెండు మూడు సార్లు పగిలితే ఇది అధికారుల నిర్లక్ష్యం కాదా..! అని పలువురు అంటున్నారు. ఏదేమైనా క్రింది స్థాయి సిబ్బందిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోనంత సేపు పైప్‌లైన్లు పగులుతూనే ఉంటాయని అన్నారు. పైప్‌లైన్ పగిలిన సమయంలో ఆ ప్రదేశంలో ఎవరు లేకపోవడంతో ఏమి జరగలేదని ఆ సమయంలో అక్కడ ఎవరైనా ఉంటే వారికి ఏమైనా జరిగితే బాధ్యత ఎవరిదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

## ఇద్దరు గంజాయి స్మగ్లర్లు అరెస్టు

**నర్సంపేట, మార్చి 25, ప్రభాతవార్త**



ఇద్దరు గంజాయి స్మగ్లర్లను అరెస్టు చేసిన సంఘటన పట్టణంలోని మాదన్నపేట రోడ్డు మార్చ్యురి వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇద్దరు వ్యక్తులు ప్రభుత్వ నిషేదిత గంజాయి ప్యాకెట్లు తయారు చేస్తున్నారని నమ్మదగిన సమాచారం రాగ పోలీసు వారు అక్కడికి వెళ్లగా మహ్మద్ మౌలానా, కందుల మణికంఠలు పట్టుకొని సుమారు 45200ల విలువైన గంజాయి, వారి మొబైల్స్‌ను అదుపులోకి తీసుకొని నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు వారు తెలిపారు.




## పాత్రికేయుడికి ఎమ్మెల్యే పరామర్శ



**చెన్నారావుపేట, మార్చి 25, ప్రభాతవార్త**
మండల కేంద్రం చెన్నారావుపేటకు చెందిన పాత్రికేయుడు బొజ్జ విజయ్‌ను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శనివారం పరామర్శించారు. విజయ్‌తండ్రి బొజ్జ నర్సయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చెన్నారావుపేటకు చేరుకొని నర్సయ్య చిత్రపటానికి పూలమాల వేసి విచారణ వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుండె మల్లయ్య, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, మాజీ సర్పంచ్ హంసవిజయరామరాజు, మహేందర్‌రెడ్డి, పింగిలి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువ నేతపై కేంద్రం కక్ష్య సాధింపు

–కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్‌నాయక్



**చెన్నారావుపేట, మార్చి 25, ప్రభాతవార్త**
కాంగ్రెస్ యువ నేత రాహుల్ గాంధీపై కేంద్ర ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. గుజరాత్ కోర్టు ఇచ్చిన తీర్పుతో కేంద్రం రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వం నుండి తొలగించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా గోపాల్‌నాయక్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ తొలగింపు చర్య భారత ప్రజాస్వామ్యంలో చీకటి రోజు అన్నారు. కావాలనే ప్రధాని నరేంద్రమోడి ఇలా మొండిగా వ్యవహరిసున్నారన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా బెదిరింపులకు భయపడేది లేదన్నారు. కాంగ్రెస్ శ్రేణులు ఎల్లప్పుడు రాహుల్‌గాంధీకి అండగా నిలుస్తామన్నారు. కేంద్రం తొలగింపును రద్దు చేసి బేషరతుగా క్షమాపన చెప్పాలన్నారు. లేని పక్షంలో శాంతియుతంగా ఉద్యమాలు ఉదృతం చేస్తామన్నారు. రాభోయే రోజుల్లో జరిగే పరిణామాలకు కేంద్రమే బాధ్యత వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రమేష్‌యాదవ్, సర్పంచ్‌లు, రమేష్, భద్రునాయక్, మైనార్టీ సెల్‌అధ్యక్షులు బండి హరీష్, అమిరోద్దీన్, నర్సునాయక్, బాలునాయక్, సతీష్, రమేష్‌నాయక్, ప్రభాకర్, వీరన్ననాయక్, దన్‌సింగ్, స్వామినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

**దుగ్గొండి, మార్చి 25, ప్రభాతవార్త**
విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులకు సమావేశం జరిగింది. అనంతరం పదో తరగతి విద్యార్థులకు హాల్‌టిక్కెట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలను ప్రవేశపెట్టి నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం మౌళిక వసతులు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించి 10/10 జీపీఏ సాధించి మండలానికి పాఠశాలకు మంచి పేరు వచ్చే విధంగా విద్యార్థులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, సుకుమాస్, సోమరాణి, సురేష్, కిరణ్, రమేష్, బషీర్, కర్ణాకర్, సంతోష్, వీరేందర్, కృష్ణమూర్తి, సందీప్, సునిత, అనిత, హేమలత, సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబాన్ని బెదిరించ లేరు

- జూడో యాత్రతో బిజేపీలో వణుకు పుడుతుంది
- దేశాన్ని దోచుకున్న వారిని వదిలి ప్రశ్నించే వారిపై కేసులు
- మోడీ చరిత్ర దేశం మొత్తానికి తెలుసు
- బిజేపీలో సీనియర్లను విస్మరించి వారికి ప్రాధ్యాత లేకుండా చేశారు
- రాహుల్ అంటే మోడీకి భయం పట్టుకుంది



మంగపేట మార్చి25, ప్రభాతవార్త

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కట్టడి చేయాలని, ఆయన నోరు నొక్కాలని బిజేపీ పన్నిన పన్నాగంగా మోదీ చేసిన పనిని దేశంలోని ప్రజలకు చూస్తున్నారని దీనిని ముక్తకంఠంతో ఖండిస్తున్నారని ఏవిధంగానైనా పార్లమెంట్ లో రాహుల్గాంధీని లేకుండా చేయాలని బిజేపీ కుట్రలో బాగమే ఈఅనర్హత వేటుకు కారణమని ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య తీవ్ర స్థాయిలో ఆరోపించారు. బిజేపీ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఇటీవలె దేశంలో మార్పు కోసం జాతిని ఒక్కటిగా చేయడం కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన జూడో యాత్రకు అన్ని వర్గాల నుండి పెద్ద ఎత్తున స్పందన రావడం, అన్ని వర్గాలను కలుపుకు పోవడంతో విజయవంతం కావడంతో బిజేపీ వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రాము అనే భయం పట్టుకుందని అందులో బాగమే రాహుల్ గాంధీపై ఎంపీ అనర్హత వేటును వేయడం జరిగిందని దీనిని ముక్తకంఠంతో గుమ్మడి సోమయ్య ఖండించారు. జిల్లా, రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు శనివారం మంగపేట మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి అధ్యక్షతన సుమారు 2కిలోమీటర్ల వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. గంపోనిగూడెం ప్రధాన రహదారిపై ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాన రహదారిని నిర్బంధించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బిజేపీ ప్రభుత్వం అప్రజాస్వామికంగా పరిపాలనను కొనసాగిస్తూ ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయించి రాక్షసానంధం పొందుతుందన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి వస్తున్న ఆధరణ చూసి తట్టుకో లేక అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని పేర్కొన్నారు. దేశ సంపదను దోచకుని విదేశాలకు వెళ్ళిన అనేక మంది మెడీలను వారిని ఇప్పటి వరకు ఎందుకు బిజేపీ ప్రభుత్వం భారతదేశంలోకి తీసుకు రాలేక పోయిందని వారిని ఎందుకు జైలుకు పంపలేదని ఆయన ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో ఎస్టీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దీగొండ కాంతారావు, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడ్య శ్యాంలాల్, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ఖాన్, బీసీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహారావు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్, సింగిల్ విండో డైరెక్టర్ బాలక్రిష్ణ, ధూళిపాళ్ళ బాలక్రిష్ణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు వాద మల్లన్న, బీసీసెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు హిదయతుల్లా, మండల ఉపాధ్యక్షులు తూడి భగవాన్రెడ్డి, అయ్యోరి యానయ్య, కొంకతి సాంబశివ రావు, మైప లాలయ్య, సీనియర్ నాయకులు, అన్ని గ్రామ కమిటీల అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కిసాన్ సెల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మల్లంపల్లి పంచాయతీకి జిల్లా స్థాయి పురస్కారం



ములుగు, మార్చి 25, ప్రభాతవార్త :

అటు సర్పంచ్... ఇటు కార్యదర్శి సమన్వయంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ మండల స్థాయిలోనే గాక జిల్లా స్థాయిలో అవార్డు దక్కించుకున్నారు. వారిని చేసిన కృషితో ములుగు మండలంలోని మల్లంపల్లి గ్రామపంచాయతి దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారానికి ఎంపికైంది. ఈ సందర్భంగా ములుగు కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, అదనపు కలెక్టర్ (పంచాయతీ రాజ్) ఇలా త్రిపాఠి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ములుగు జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ల చేతుల మీదుగా సర్పంచ్ చంద కుమార స్వామి, పంచాయతీ కార్యదర్శి పోలు రాజులు శనివారం పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా వారిని కలెక్టర్, అదనపు కలెక్టర్, డిపిఓ, జడ్పీ వైస్ చైర్మన్, ములుగు ఎంపీపీలు శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పాలక మండలి, ప్రజలు, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, డిపిఓల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసినట్లు వారు తెలిపారు. తాము పడిన కష్టానికి ఫలితం దక్కిందని, దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామాన్ని మరింతగా అభివృద్ధి పరిచి జిల్లాస్థాయిలో పలువురికి ఆదర్శంగా నిలుస్తామని వారు

## ఎల్లారెడ్డి పల్లె పంచాయతీకి జిల్లా స్థాయి అవార్డు

ములుగు, మార్చి 25, ప్రభాతవార్త :



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని ఎల్లారెడ్డి పల్లె గ్రామ పంచాయతీకి దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ వికాస్ జిల్లా స్థాయి పురస్కారం దక్కింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో శనివారం సర్పంచ్ చింతిరెడ్డి శ్రీ రంజన్ రెడ్డిని, పంచాయతీ కార్యదర్శి పాజియాని జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య, అదనపు కలెక్టర్ (పంచాయతీ రాజ్) ఇలా త్రిపాఠి, డిపిఓ వెంకయ్య, జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, వెంకటాపూర్ ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్యలు అవార్డు అందించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ని, పంచాయతీ కార్యదర్శిని కలెక్టర్, అదనపు కలెక్టర్లు మెమొంటోలు అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చింతిరెడ్డి శ్రీరంజన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులు, పాలకమండలి సహకారం, మండల, జిల్లా స్థాయి అధికారుల సహకారంతో గ్రామాభివృద్ధి చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. తాను గ్రామాభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించిన ప్రభుత్వం ఈ చిరు సత్కారంతో అభినందించడం మరువలేనిదని ఆమె అన్నారు. గ్రామాభివృద్ధిలో తన భర్త చింతిరెడ్డి ప్రసాద్ ప్రోత్సాహం అధికంగా ఉందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. కాగా జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్యకు సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## డా.అమర్సింగ్ను సన్మానించిన మంత్రి సత్యవతి రాథోడ్

ములుగు, మార్చి 25, ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్శిటీ నుండి అర్థశాస్త్రంలో డాక్టరేట్ పొందిన డా. భూక్య అమర్ సింగ్ ను స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ కొత్తగూడ మండల కేంద్రంలో శాలువాతో సన్మానించారు. ములుగు జిల్లా ములుగు మండలంలోని కాశిందేవిపేట గ్రామానికి చెందిన అమర్ సింగ్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ ల ఆధ్వర్యంలో ఈ సన్మానం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ కాశిందేవిపేట గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన అమర్ సింగ్ కష్టపడి ఉన్నత చదువులు చదువుకొని అర్థశాస్త్రంలో డాక్టరేట్ పొందడం అభినందనీయమని అన్నారు. ఉన్నత చదువులతో మంచి భవిష్యత్తు ఉంటుందని, విద్యతో విజ్ఞానం వస్తుందని, ప్రతి ఒక్కరు అమర్ సింగ్ లాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదువుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో మంచి ఉద్యోగంలో స్థిరపడటమే గాక సామాజిక కార్యక్రమాల్లో పాలుపంచుకొని నవసమాజ నిర్మాణానికి కృషి చేయాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ జడ్పీ చైర్మన్ అంగోతు బిందు, ఓడిసిఎంఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు వేణు యాదవ్, ఇర్సు సూరయ్య, స్థానిక సర్పంచ్లు, ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ములుగు జడ్పీ చైర్మన్ సహకారం మరువలేనిది

### మల్లంపల్లి సర్పంచ్ చంద కుమారస్వామి



ములుగు, మార్చి 25, ప్రభాతవార్త : మల్లంపల్లి గ్రామాభివృద్ధిలో ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ సహకారం మరువలేనిదని గ్రామ సర్పంచ్ చంద కుమార స్వామి అన్నారు. ములుగు జిల్లా స్థాయిలో దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారం అందుకున్న తరువాత ఆయన ప్రభాతవార్తతో ప్రత్యేకంగా మాట్లాడారు. తాను మల్లంపల్లి గ్రామ సర్పంచ్గా ఎన్నికైనప్పటి నుండి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నానని తెలిపారు. అలాగే తాను మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్గా అలుపెరుగక గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామంలో ఇప్పటి వరకు సిసి రోడ్లు, సైడ్ డ్రైన్లు కొంతమేరకు ఏర్పాటు, ప్రజలకు త్రాగునీటిని అందించడంతో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంలో కృతార్ధుడినయ్యానని సర్పంచ్ తెలిపారు. గ్రామంలోని మహిళలకు సులబ్ కాంప్లెక్స్ నిర్మాణం చేశానని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో పల్లె ప్రగతి కార్యక్రమంలో స్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డు ఏర్పాటు తో పాటు గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ స్థలం చుట్టూ అన్ని హద్దులతో పాటు, ఫెన్సింగ్ ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. గ్రామంలో ఎప్పటికప్పుడు సానిటేషన్ పనులు చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. యువకులకు వ్యాయామం, క్రీడలకు గాను గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేశామని, అంగన్ వాడీ సెంటర్ల వద్ద కూడా పిల్లలకు పోషకాహారం అందించడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచినట్లు ఆయన తెలిపారు. వారంలో ఒకరోజు ఏఎన్ఎంలు, ఆశావర్కర్లతో సమావేశం ఏర్పాటు చేసి ఆరోగ్య సమస్యలు ఎప్పటికప్పుడు జిల్లా వైద్యాధికారి డా. అప్పయ్యకు తెలియపరిచి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. మల్లంపల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో మధ్యాహ్న భోజనం, డ్రింకింగ్ వాటర్ గురించి, టాయిలెట్స్ గురించి చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. మన ఊరు మన బడిలో పాఠశాలను మరింత అభివృద్ధి చేస్తూ నిరుపేద పిల్లలకు కార్పోరేట్ స్థాయి విద్యను అందించేందుకు తనవంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఎస్పైని సన్మానించిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి



ములుగు, మార్చి 25, ప్రభాతవార్త :

ములుగు ఎస్పైగా నూతనంగా విధుల్లో చేరిన పవన్ కుమార్ను ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఎస్పి ములుగు జిల్లా నాయకులు నద్దునూరి రమేష్ మాదిగ మాట్లాడుతూ జిల్లాలో దళితుల మీద దౌర్జన్యాలు, అవమానాలు జరుగుతున్నాయని, వాటిని నియంత్రించడంలో పోలీసుల పాత్ర గణనీయమని తెలిపారు. దళిత గిరిజనులపై అవమానాలు దాడులు, దౌర్జన్యాలు జరగకుండా జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన పౌర హక్కుల దినోత్సవ సదస్సులు, రెవెన్యూ పోలీస్ యంత్రాంగం, పంచాయతీ రాజ్ శాఖ కలిసి సదస్సులు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహాజన వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా ఆర్గనైజర్ చుంచు రవి మాదిగ, మాదిగ దండోర జాతీయ నాయకులు నెమలి నర్సయ్య మాదిగ, ఎంఎస్పి నియోజకవర్గ కో ఆర్డినేటర్ జన్ను రవి మాదిగ, నాయకులు ఒరుగంటి అనిల్ మాదిగ, కొడాలి సాంబయ్య మాదిగ, మరాటీ రవీందర్ మాదిగ, కనకం దేవదాస్ మాదిగలు పాల్గొన్నారు.

# డా.అమర్‌సింగ్‌ను సన్మానించిన మంత్రి

**ములుగు, మార్చి 25, ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్శిటీ నుండి అర్థశాస్త్రంలో డాక్టరేట్ పొందిన డా. భూక్య అమర్ సింగ్ ను స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ కొత్తగూడ మండల కేంద్రంలో శాలువాతో సన్మానించారు. ములుగు జిల్లా ములుగు మండలంలోని కాశిందేవిపేట గ్రామానికి చెందిన అమర్ సింగ్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ ల ఆధ్వర్యంలో ఈ సన్మానం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ కాశిందేవిపేట గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన అమర్ సింగ్ కష్టపడి ఉన్నత చదువులు చదువుకొని అర్థశాస్త్రంలో డాక్టరేట్ పొందడం అభినందనీయమని అన్నారు. ఉన్నత చదువులతో మంచి భవిష్యత్తు ఉంటుందని, విద్యతో విజ్ఞానం వస్తుందని, ప్రతి ఒక్కరు అమర్ సింగ్ లాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత



చదువులు చదువుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో మంచి ఉద్యోగంలో స్థిరపడటమే గాక సామాజిక కార్యక్రమాల్లో పాలుపంచుకొని నవసమాజ నిర్మాణానికి కృషి చేయాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ జడ్పీ చైర్మన్ అంగోతు బిందు, ఒడిసిఎంఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు వేణు యాదవ్, ఇర్ప సూరయ్య, స్థానిక సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులు వార్శిక పరీక్షలకు సన్నద్ధం కావాలి

### హాల్ టికెట్‌లు డౌన్‌లోడు చేసుకోవాలి

### కంటి వెలుగు మే 15 వరకు కొనసాగుతుంది

### ఆరోగ్య మహిళా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య



**ములుగు, మార్చి 25, ప్రభాతవార్త :**

పదవ తరగతి విద్యార్థులు ఏప్రిల్ 3వ తేదీ నుండి 13వ తేదీ వరకు జరిగే వార్శిక పరీక్షలకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ పరీక్షలకు జిల్లాలోని ప్రభుత వ, ప్రైవేటు పాఠశాలల నుండి మొత్తం 3170 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. ఇందులో 1505 మంది బాలికలు, 1665 మంది బాలురు హాజరుకానున్నారని ఆయన పేర్కొన్నారు. మొత్తం విద్యార్థుల్లో జిల్లా పరిషత్ విద్యార్థులు 864, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 26 మంది, గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు 596 మంది, కస్తూర్బా గాంధీ పాఠశాలల విద్యార్థినిలు 232 మంది, తెలంగాణ స్టేట్ మాడల్ స్కూల్ విద్యార్థులు 287 మంది, అన్ని రకాల గురుకులాల నుండి 677 మంది, ప్రైవేటు పాఠశాలల నుండి 488 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని ఆయన తెలిపారు. పదవ తరగతి పరీక్షలు ఈసారి రెండు పేపర్లు కాదని, ఒకటే పేపర్ మాత్రమేనని, పరీక్షల నిర్వహణ సమయం ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 వరకు జరుగుతాయని ఆయన అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న మొత్తం జనాభా రెండు లక్షల 8 వేల మందికి గాను ఇప్పటి వరకు 1 లక్ష 22 వేల 662 మందికి రీడింగ్ గ్లాసులు, 11528 మందికి ప్రిస్క్రిప్షన్ కంటి అద్దాలు పంపిణీ చేశామని కలెక్టర్ వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 13 శాతం కంటి అద్దాలు పంపిణీ చేశామని, కంటి వెలుగు కార్యక్రమం మే 15 వరకు కొనసాగుతుందని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ములుగు జిల్లాకు రెండు బస్ డిపోలకు ములుగు, ఏటూరునాగారం లో భూమిని పరిశీలించడం జరిగిందని, త్వరంలో టిఎస్ఆర్‌టిసి ఎండీకి ప్రతిపాదనలు పంపిస్తామని ఆయన తెలిపారు. జిల్లాలో త్రాగునీరు సరఫరా పై నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని, వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా ఇంట్ర, బల్కు కొత్త పైప్ లైన్ పనులను రెండు వారాలలో పూర్తి చేస్తామని ఆయన అన్నారు. ఈవీఎం గోదాంలకు సంబంధించి రెండు నూతన భవనాలను నిర్మించుకున్నామని కలెక్టర్ వివరించారు. మహిళా ఆరోగ్యం ఇంటికి సౌభాగ్యం అనే లక్ష్యంతో మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రత్యేకంగా 100 ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రారంభించిందని, అందులో భాగంగా మన జిల్లాలో 2 ఆరోగ్య మహిళా కేంద్రాలను ఎదిరా, రొయ్యూరులో ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. మహిళలకు 8 విభాగాల్లో పరీక్షలను చేయడం జరుగుతుందని, ప్రాథమిక డయాగ్నస్టిక్, క్యాన్సర్ స్క్రీనింగ్, సూక్ష్మ పోషక లోపాలు, మూత్ర నాళం ఇన్స్‌పెక్షన్‌లు, పి.ఐ.డి, పీసిఓఎస్, కుటుంబ నియంత్రణ, రుతుస్రావ సమస్యలు, మోనోపాజ్ మేనేజ్‌మెంట్, లైంగిక వ్యాధులు, శరీర బరువు అంశాలు పరీక్షించి ఉచితంగా మందులు అందజేస్తారని అన్నారు.

# సమస్యలు పరిష్కరించేందుకే 'ఆరోగ్యమహిళ'

### జిల్లా కలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్, ప్రభాతవార్త**

మహిళల్లో అనారోగ్య సమస్యలు పరిష్కారించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. శనివారం ఐడిఓసి సమావేశమందిరంలో ఆరోగ్య మహిళా లక్ష్యాల సాదింపుపై కలెక్టర్ సంబందిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులందరికి ఆరోగ్యమహిళ కింద చేపడుతున్న ఎనిమిది టెస్టులను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ప్రజాప్రతినిధులు, ఎంపిడివోలు, ఉపాధ్యాయులు, హాస్టల్‌వార్డెన్‌లు, అంగన్వాడీటీచర్లు, ఏఎన్‌ఎంలు ఇలా ప్రతి ఒక్కరికి ఆరోగ్య మహిళ టెస్టులు నిర్వహించాలన్నారు. జిల్లాలోని ప్రతి పిహెచ్‌సి నుండి కనీసం 100టెస్టులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఐదు పిహెచ్‌సిలలో మహిళా డాక్టర్లు ఉన్నారని ఆయా పిహెచ్‌సిలో ప్రతి మంగళవారం మహిళలకు పరీక్షలు నిర్వహించాలన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో దయాగ్నస్టిక్‌హబ్ ఉందని ఉచితంగా 57రకాల పరీక్షలు నిర్వహించవచ్చని శాంపిల్స్ ఎక్కువగా సేకరిస్తూ పరీక్షలు ఎక్కువగా నిర్వహించాలన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు అధికారులను నియమించారని, ప్రతివారం సమీక్షించి నివేదిక అందజేయాలన్నారు. ఈ సమీక్షలో జెడ్పీసీఈవో రమాదేవి, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, వైద్యశాఖ అధికారి హరీష్‌రాజ్, జిల్లాఆసుపత్రుల సమన్వయకర్త శ్రీనివాస్, ఉపవైద్యశాఖ అధికారులు అంబరీష, ఉమాగౌరీ, మురళీధర్, ఆయా పిహెచ్‌సిల వైద్యులు డాక్టర్ యమున, చైతన్య, ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లపల్లి వెంకటస్వామికి డాక్టరేట్ పురస్కారం

**స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి25 ప్రభాతవార్త :**



స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త తాళ్లపల్లి వెంకటస్వామికి ఏషియా వేదిక్ కల్చ్యువల్ రీసెర్చ్ యూనివర్శిటి ద్వారా బెంగుళూరులోని క్లారెస్టు హోటల్‌లో డాక్టరేట్ అవార్డును శనివారం అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు తనను పబ్లికన రూరల్ ఎంపవర్ మెంట్ సర్వీస్ సొసైటీ అనే స్వచ్ఛందసంస్థ ద్వారా ప్రభుత్వ, దాతృత్వ సంస్థల సహకారం ఉన్న లేకున్నా నిరంతరం ప్రజల యోగక్షేమాల కొరకు పాటుపడడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా గత 20సంవత్సరాలుగా ఉమెన్ అండన దళిత గిరిజన సాధికారత కొరకు పనిచేస్తున్నట్లు, కోరిన కష్టకాలంలో పారిశుధ్య కార్మికులకు, నిరుపేదలకు చేసిన సేవలకు తనకు ఈ అవార్డు రావడం గర్వంగా ఉందన్నారు. తనకు సహకరించిన కాకతీయ మహిళా మాక్స్ సభ్యులకు, తోటి సిబ్బందికి అంబేద్కర్ వాదులకు వెంకటస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉత్తమ గ్రామపంచాయతీ పురస్కారాలు అందచేసిన మంత్రి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాస్థాయి జాతీయ పంచాయతీరాజ్ ఉత్తమ గ్రామపంచాయతీ పురస్కారాల అవార్డు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ టి.రాజయ్య, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా రఘునాథపల్లి గ్రామపంచాయతీకి రెండు అవార్డులు లభించాయి. దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ వికాస్‌పురస్కారాల్లో భాగంగా రఘునాథపల్లి గ్రామపంచాయతీకి ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయత్, గుడ్ గవర్నెన్స్‌పంచాయతీ విభాగాలలో లభించిన రెండు అవార్డులను జిల్లాసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్‌కు పంచాయతీరాజ్ శాఖమంత్రి దయాకర్‌రావు చేతుల మీదుగా అందచేసి అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, డీఆర్‌డీవో పీడి జి.రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**ఉత్తమ అవార్డు అందకున్న కొడకండ్ల సర్పంచ్, కార్యదర్శి..:**

జిల్లాస్థాయి జాతీయ పంచాయతీరాజ్ ఉత్తమ గ్రామపంచాయతీ పురస్కారాలలో భాగంగా గ్రామ పంచాయతీకి రెండు అవార్డులు లభించాయి. దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ నటట్ వికాస్ పురస్కార్లో భాగంగా గ్రామ పంచాయతీకి ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయత్ గుడ్ గవర్నెన్స్ పంచాయత్ విభాగాలలో లభించిన రెండు అవార్డులను కలెక్టర్ కార్యాలయంలో సర్పంచ్ పసునూరి మధుసూదన్, గ్రామ కార్యదర్శి గంట శ్రీనివాస్‌లకు శనివారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీదుగా అందుకున్నారు. అనంతరం మంత్రి పసునూరి మధుసూదన్ కార్యదర్శిలను అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో కలెక్టర్ శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, డీఆర్‌డీవో జి.రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీపతిపల్లి గ్రామసర్పంచ్, కార్యదర్శులకుఅవార్డులు..:**

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామసర్పంచ్ కేశిరెడ్డి ప్రత్యూషారెడ్డి, గ్రామ కార్యదర్శి శ్రీకాంత్‌లకు శనివారం జిల్లాస్థాయి జాతీయ పంచాయతీరాజ్ ఉత్తమ గ్రామ పంచాయతీ పురస్కారాలలో భాగంగా గ్రామపంచాయతీకి రెండు అవార్డులు లభించాయి. దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ నటట్ వికాస్ పురస్కార్లో భాగంగా గ్రామ పంచాయతీకి సోషల్లీ సీక్రెడ్ పంచాయత్ విభాగాలలో లభించిన అవార్డులను రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయకర్‌రావు చేతుల మీదుగా అందుకున్నారు. అనంతరం ఇద్దరిని అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ టి.రాజయ్య పాల్గొన్నారు.

**పాలకుర్తి మండలంలో నాలుగు జీపీలకు అవార్డులు..:**

ఉత్తమ గ్రామపంచాయతీ జిల్లాస్థాయి పురస్కారాలలో భాగంగా మండలంలోని నాలుగు గ్రామపంచాయతీలకు ఉత్తమ అవార్డులు లభించాయి. దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ నటట్ వికాస్ పురస్కార్లో భాగంగా పాలకుర్తి పెద్దతండా(బి), చెన్నూరు ముత్తారం గ్రామపంచాయతీలకు పలువిభాగాలలో అవార్డులను కలెక్టర్ కార్యాలయంలో సర్పంచ్‌లు వి.యాకాంతరావు, జరుపుల మోజీ బాలునాయక్,పుస్కురి పార్వతి రాజేశ్వరరావు, కల్వల భాస్కర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర చారి, శ్రీకాంత్, యుగేందర్, విజయ్‌లు శనివారం మంత్రి దయాకర్‌రావు చేతులమీదుగా అవార్డులు అందుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.








## బండి సంజయ్ దీక్షకు రాష్ట్రప్రజలు అండగా ఉన్నారు

నిరుద్యోగులకు బీజేపీ వెన్నంటే ఉంటుంది
బీజేపీ రాష్ట్ర నాయకులు డా.వన్నాల వెంకట రమణ



**వరంగల్ ప్రభాతవార్త మార్చి 25:**
తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులకు అండగా బీజేపీ రాష్ట్ర అద్యక్షులు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చేస్తున్న దీక్షకు యావత్తు రాష్ట్ర ప్రజానీకం యువత నిరుద్యోగులు అండగా ఉన్నారని సామాజిక వేత్త బీజేపీ రాష్ట్ర నాయకులు డా.వన్నాల వెంకటరమణ అన్నారు. శనివారం రాష్ట్ర రాజధానిలో బండి సంజయ్ అద్యక్షతన నిరసన దీక్షకు వెంకట రమణ వరంగల్ జిల్లా నాయకులతో కలిసి దీక్ష శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ సుమారు 36లక్షల ఉద్యోగుల జీవితాలతో రాష్ట్రప్రభుత్వం ఆడుకుంటుందని అన్నారు. యావత్తు తెలంగాణ యువత తిరుగు బాటు చేయక పోతే రాష్టలో కేసీఆర్ కేటీఆర్ నిరంకుశ పాలన కొనసాగుతుందని అన్నారు. ఈ సారి రాష్టంలో బిఆరెస్ మరోసారి అధికారంలోకి వస్తే సామాన్యుల ఇంటిముందు వాకిలీని కూడా అమ్ముకునే పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు. నిరుద్యోగులు ఇప్పుడు అప్రమత్తంగా లేకపోతే రానున్న రోజుల్లో రాష్టం రావణ కాస్టంగా మారుతుందని అన్నారు. ఈ దీక్షకు మద్దతుగా బీజేపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతి విధ్యార్థులకు ప్యాడ్స్ వితరణ



**వేలేరు ప్రభాతవార్త మార్చి 25:**
మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో చదివే పదోతరగతి విధ్యార్థులకు ఇదే స్కూల్లో చదివిన 1975 పదోతరగతి పూర్వవిధ్యార్థులు రిటైర్డ్ అలహాబాద్ బ్యాంక్ మేనేజర్ హన్మకొండ నివాసి కొల్లూరు మధుకర్ శనివారం పదో తరగతి చదివే విధ్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన తన తండ్రి బొందయ్య ఇదే పాఠశాలలో ఉపాధ్యాయులుగా ఉధ్యోగం చేశారని ఆ కృతజ్ఞతతో ప్రస్తుతం పదో తరగతి చదివే విధ్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పరీక్షలకు అవసరమయ్యే వస్తువులు పంపిణీ చేసినట్లు తెలిపారు. తను కూడా ఇదే పాఠశాలలో చదువుకుని బ్యాంక్ ఉధ్యోగిగా రిటైర్డ్ అయ్యాయని విధ్యార్థులు ఇష్టంగా చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మధుకర్ క్లాస్‌మేట్ వేలేరు గ్రామ సర్పంచ్ కాయిత మాధవరెడ్డి, అయిత రాజశేఖర్, పాఠశాల ఉఫాధ్యాయులు సిఆర్పి మొగిళి చర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కిట్లు పంపిణీ

**ఏటూర్‌నాగారం, మార్చి 25, ప్రభాతవార్త:**
సీఆర్‌పీఎఫ్ 39/ బి బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ ఆర్‌కె. రమాకాంత్ అఫీసర్ కమాండెంట్ ఏఆర్ఎం గైదనే ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆర్ఐటిఐలో విద్యార్థులకు కిట్లు పంపిణీ చేయడంతో పాటు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అంకిత్ హాజరై విద్యార్థులకు వాలీబాల్ కిట్లు 25 టీమ్‌లకు, షెటిల్ కిట్లు 15 టీమ్‌లకు, స్పోర్ట్స్ దుస్తులు మరియు షూష్‌లను 12 మందికి పంపిణీ చేశారు. అనంతరం గొత్తి కోయ కుటుంబాలకు ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరంలో పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజు, ఎస్ఐ రమేష్, డా. చంద్రశేఖర్, డా. భార్గవి, ఐటిఐ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై విధ్యార్థులకు అవగాహన సదస్సు



**వేలేరు ప్రభాతవార్త మార్చి 25:**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం నాగకుమారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైబర్ నేరాలపై విధ్యార్థులకు అవగాహన సదస్సుకు ఎస్సై భీంరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ టెక్నాలజిని ఉపయోగించి చేసే నేరాలను సైబర్ నేరాలని అంటారని తెలిపారు. ఇటువంటి నేరాలపై అవగాహన కలిగి ఉండి మోసాల బారిన పడకుండా ఉంటూనే చుట్టూ ఉన్న సమాజాన్ని జాగ్రుత పరచడం ప్రస్తుత రోజుల్లో ఎంతో ముఖ్యమని అన్నారు. సైబర్ నేరానికి గురైనప్పుడు 24గంటల లోపు 1930కు కాల్ చేసి సమాచారం ఇస్తే నేరస్తులను గుర్తించే ఆవకాశాలు ఉంటాయని అసలు మోసాలకు గురి కాకుండా అప్రమత్తంగా ఉంటే మరీ మంచిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వన్నాల శ్రీనివాస్, సిఆర్పి మొగిళి చర్ల శ్రీనివాస్, హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణ్, పోలీస్ సిబ్బంది ఉప్పలయ్య, సునిల్, సమన్ తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో ఎదిగే పిల్లలకు పోషకాలు పుష్కలం

ఐసిడిఎస్ వరంగల్ ఉర్సు సెక్టార్ సూపర్‌వైజర్ బత్తిని రమాదేవి



**వరంగల్ ప్రభాతవార్త మార్చి 25:**
ప్రతిరోజు మనం తీసుకునే ఆహారంలో చిరు దాన్యాలు ఉండేలా చూసుకోవాలని ఐసిడిఎస్ వరంగల్ ఉర్సు సెక్టార్ సూపర్‌వైజర్ బత్తిని రమాదేవి అన్నారు. శనివారం 32,41వ డివిజన్లోని ఉర్సు సెక్టార్ బొడ్రాయి సెంటర్లో ఫోషన అభియాన్ కార్యక్రమాలు బత్తిని రమాదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యనరకమానికి 32వ డివిజన్ కార్పోరేటర్ పల్లం పద్మ రవి, 41వ డివిజన్ కార్పోరేటర్ పోశాలు పద్మలు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ చిరు ధాన్యాలు కొర్రలు, సామలు, అరికెలు, ఊదలు, అండు కొర్రలు, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. గోధుమల కంటే ఇలాంటి పధార్దాలు తినడం వలన శ్వాసకోస వ్యవస్థ మెదడుకు సంభందించిన రోగాలను నివారించ వచ్చని చిన్నతనంలో మన పూర్వీకులు ఇలాంటి ఆహారపు అలవాట్లే ఉన్నాయని అన్నారు. నిత్యం ప్రతిరోజు మనం తీసుకునే ఆహారంలో చిరధాన్యాలు తీసుకుంటే చిన్ని పిల్లల పెరుగుదలకు అవసరమయ్యే ఖనిజ లవణాలు, ఐరన్ జింక్, పోటాషియం, మెగ్నేషియం, క్యాల్షియం, విటమిన్లు సమృద్ధిగా లబిస్తాయని అన్నారు. ఫోషకాహారం తీసుకోవడం వలన కొన్నిటి వలన 60నుండి 70శాతం, మరికొన్ని చిరు ధాన్యాలు తీసుకోవడం వలన 50నుండి 55శాతం, మరి కొన్ని పిండి పధార్ధాలు తీసుకోవడం వలన 330నుండి 345శాతం ప్రొటీన్లు ఉంటాయని వచ్చే వ్యాధులను అరికట్ట వచ్చని తల్లిదండ్రులు పిల్లల పట్ల నిర్లక్ష్యంగా ఉండరాదని సూచించారు. అనంతరం గర్భినీ స్త్రీలకు హ్యాండ్ వాష్ చేయించడం పక్వాడకి సంబందించిన ప్రతిజ్ఞ చేయించిడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శారద, ఆశ, ఆర్పీలు సంధూజ, స్వప్న, రెండు డివిజన్ల అంగన్వాడి టీచర్లు, తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ సర్టిఫికెట్ అంజేసిన కార్పొరేటర్

**ప్రభాతవార్త-పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ మహానగరం 22వ డివిజన్ పోచమ్మమైదాన్ కమిటీ హాల్‌లో గృహ అలంకరణ వస్తువుల తయారిపై శిక్షణ కార్యక్రమంలో భాగంగా శనివారం జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, డా.డి.రత్నకుమారి, డిఎస్ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ ఆఫీసర్ కమ్యూనిటీ పిజెటి డా.విజయలొక్ష్మి, హెచ్‌వో డా.విజయలక్ష్మి, హెచ్‌వోడీ కోఆర్డినేటర్ డా.ఈ.షిరీన్, హిమబిందు, రిసోర్స్ పర్సన్ డా.ఎం.మిల్కాపాల్ విచ్చేసారు. సామాజిక విజ్ఞానం కళాశాల ప్రొఫేసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఎస్సీ సబ్ ప్లాన్ 2022-23 కింద 50 మంది మహిళలకు గృహ అలంకరణ వస్తువులు తయారుపై శిక్షణ కార్యక్రమం 24, 25 రెండు రోజులు జరిగింది. ఈ సందర్భంగా 22వ డివిజన్ కార్పొరేటర్ మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఇంకా ఎన్నో జరగాలని ఇలాంటి




## 13వ డివిజన్లో ముగిసిన మహిళా క్రీడా పోటీలు



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ మహానగరం 13వ డివిజన్లోని స్థానిక మహిళల కోసం 23, 24, 25 మూడు రోజుల పాటు మహిళా క్రీడోత్సవాలు తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆదేశానుసారం డివిజన్ వివర్స్ కాలనీ, హనుమాన్ టెంపుల్ దగ్గర స్థానిక కార్పరేటర్ సురేష్‌కుమార్ జోషి ఆధ్వర్యంలో మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వివిద క్రీడా పోటీలలో ఉత్సాహంగా ఆడటం జరిగింది. ఈ మూడు రోజుల పాటు జరిగిన క్రీడలలో గెలుపొందిన మహిళలకు స్థానిక కార్పొరేటర్ సురేష్‌కుమార్ జోషి బహుమతులను అందజేశారు. ఈ విధంగా మహిళలకు క్రీడా పోటీలను నిర్వహించనందుకు గాను స్థానిక మహిళలు కార్పొరేటర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా ఉత్తమ ఫార్మసిస్టు అవార్డు అందుకున్న అనిల్



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని దేశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్టుగా పని చేస్తున్న అనిల్ సేవలను గుర్తించి ఉత్తమ ఫార్మసిస్టు అవార్డును వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదు అందుకున్నారు. ప్రపంచ క్షయ వ్యాది దినోత్సవం సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును అందజేసినట్లు అనిల్ తెలిపారు. ఈ సందర్భంగా తనకు అవార్డు రావడం పట్ల పట్టణ ఆరోగ్య కేంద్రం దేశాయిపేట వైద్యాధికారి డా.భరత్‌కుమార్ సూపర్వైజర్ జన్ను కోర్నేల్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.వెంకటరమణ, డా.గోపాల్‌రావు, డా.కస్తూరి ప్రమీల, టీబీ వైద్యాధికారి డా.సుదార్‌సింగ్, డా.విజయ్‌చందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమాలకు వెన్నుదండుగా ఉంటానని మహిళలు స్వశక్తి ఉపాధి చేసుకునుటకు బ్యాంకు రుణాలను ఇప్పించుటకు ప్రయత్నిస్తున్నాని అంతేకాకుండా సాధికారతతో మహిళలు స్వయం ఉపాధి కోసం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్త్రీలకు, ట్రేనింగ్ సర్టిఫికెట్స్, కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ కరుణాకర్, ఫాస్టర్ విక్టరీ, యెహోషువ, ఫాస్టర్ జె.ప్రభుకిరణ్, డివిజన్ ముఖ్య నాయకులు జన్ను యోసేపు రాజ్, జన్ను ప్రశాంత్, అంగన్వాడీ టీచర్లు మహిళా మండలి శిక్షణ మహిళా లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్నగండి ఎడమ కాలువ నుంచి నీళ్లు విడుదల చేయాలి

**- దిగువన పంటపొలాలు ఎండిపోతున్నాయి**

**- నీరందక మోటార్లు కాలిపోతున్నాయి**



**స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి25 ప్రభాతవార్త :**
స్టేషన్‌ఘన్‌పూర్ మండలం జిట్టెగూడెం గ్రామ సమీపాన గల మల్లన్న గండి ఎడమకాలువ ద్వారా సాగునీటిని విడుదల చేయాలని లంబాడా హక్కుల పోరాట సమితి జనగామ జిల్లా అధ్యక్షులు నునావత్ సుమన్‌నాయక్ కోరారు. శనివారం సుమన్‌నాయక్ మాట్లాడుతూ మల్లన్న గండి రిజర్వాయర్‌లో నీళ్లు ఉన్నప్పటికీ అధికారులు నీటిని విడుదల చేయడం లేదని పేర్కొన్నారు. ఎడమ కాలువ కింద దాదాపు 5గ్రామాలు గార్లగడ్డతండా, ఫతేపూర్ జీపీ, కృష్ణాజీ గూడెం, జిట్టేగూడెం, తాటికొండ మొదలగు గ్రామాలకు సంబం ధించి దాదాపు 4వేల ఎకరా లలో రైతులు వరిసాగు చేస్తు న్నారని తెలిపారు. రిజర్వాయర్ ఉందికదా అనే భరోసాతో యాసంగి వరిసాగు చేస్తే తీరా పంట పొట్టకు వచ్చే సయంలో నీటిని విడుదల చేయకపోవడంతో పంటలు ఎండిపోయి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఎడమకాలువ ద్వారా వచ్చే నీటి వాగులోంచి తమ పంటపొలాలకు నీరందించడానికి ఏర్పాటు చేసుకున్న దాదాపు 43పైగా మోటార్లు కాలిపోయాయని తెలిపారు. ఇది ఇలాగే కొనసాగితే చేతికొచ్చిన పంట పూర్తిగా ఎండిపోయి రైతులకు ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం పొంచి ఉందన్నారు. కావున పైన తెలిపిన గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి వెంటనే స్పందించి ఇరిగేషన్ డీఈ మంత్రి కేటీఆర్‌తో మాట్లాడి ఎడమకాలువ నుంచి నీటిని విడుదల చేయించి రైతులను ఆదుకోవాలని సుమన్‌నాయక్ డిమాండ్‌చేశారు.

# గ్లోబల్ ఛాంపియన్‌లుగా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నదే 5ఇ సంస్థ లక్ష్యం



**జనగామ టౌన్, మార్చి25 ప్రభాతవార్త :**
విద్యార్థుల విశిష్టత, ప్రతిభను గ్లోబల్ ఛాంపియన్స్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో 5ఇ ఛాంపియన్ ప్రొఫైల్ సంస్థ మరో వినూత్న కార్యక్రమం చేపట్టినట్లు 5ఇ ఫౌండర్ కేశి పెద్దినర్సింహారాజు తెలిపారు. ఈసంస్థ చేపట్టిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు వివిధ శాఖలకు సంబంధించిన ప్రభుత్వ కార్యాలయాల సందర్శన కల్పించి వాటియొక్క ప్రధాన లక్ష్యాలను వివరించడం వాటి ముఖ్య ఉద్దేశంతోపాటు సామాజిక, ఆర్థిక అంశాలపై అవగాహన, కార్యాలయాలలో విధులు, ప్రజాసేవలో సవాళ్లు తెలియచేయడం జరుగుతుందన్నారు. అలాగే విద్యార్థులు వారి సమయాన్ని ప్రతిభను సరియైన రీతిలో వినియోగించే దిశగా వారిని ప్రభావితం చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు ఐదుగురు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గతనెల 8న తెలంగాణ శాసనసభ సందర్శన, ఈనెల 22న రఘునాథపల్లిలోని విద్యుత్ సబ స్టేషన్, 23న లింగాలఘణపురంలోని పోలీస్ స్టేషన్, శనివారం జనగామ రైల్వే స్టేషన్‌ను సందర్శించను కల్పించడం జరిగిందన్నారు. ఈసందర్భంగా జనగామ రైల్వేస్టేషన్‌లో స్టేషన సూపరింటెండెంట్ వీరభద్రయ్య విద్యార్థులకు సందర్శనకు అవకాశం కల్పించి విద్యార్థులకు స్టేషన్ సూపరింటెండెంట్ విధులు, రైల్వేట్రాక్ మీద బండ్లు ఏవిధగా వెళ్లతాయి, సిగ్నలింగ్ వ్యవస్థ ఎలా పనిచేస్తుంది. ఎమర్జన్సీ సర్వీస్ ఎలా పనిచేస్తుంది, జీఆర్‌పీ ఎలా పనిచేస్తుంది రైల్వేలో ఉండే ఉద్యోగాల గురించి వారి విధుల గురించి విద్యార్థులకు తెలియచేశారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు పాలకుర్తి జడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన ఎం.థానోజ్, జి.అమృత్ సాయి, టీఎస్‌ఎంఎస్ బచ్చన్నపేటకు చెందిన ఎన్.హారిక, కె.పూర్ణిమ, డి.భరణితోపాటు 5ఇ టీం సభ్యులు గుగ్గిళ్లరవి, బచ్చన్నపేట ఉపాధ్యాయులు మీసాల సుధాకర్, రైల్వే ఉద్యోగి మీసాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలు మెరుగైన ఆరోగ్యం



**రఘునాథపల్లి, మార్చి25 ప్రభాతవార్త :**
మెరుగైన ఆరోగ్యం కోసం ఆహార అలవాట్లలో చిరుధాన్యాలు నిత్యం ఉండే విధంగా చూసుకోవాలని అంగన్‌వాడీ టీచర్లు యాదలక్ష్మి, రజిత, లావణ్య అన్నారు. శనివారం రఘునాథపల్లి మండలంలోని వెల్ది గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళ శిశు మాసోత్సవాలు అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడుతూ ఆహారలో చిరుధాన్యాలు అయిన కొర్రలు, సజ్జలు, జొన్నలు, సామలు, రాగులు తదితర వాటి వాడకం పెంచాలని, చిరుధాన్యాల వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. సంపూర్ణ పౌష్టికాహార ఆరోగ్య రక్షణ ఇవ్వగల సామర్థ్యం చిరుధాన్యాలకు ఉన్నాయని తెలిపారు. గర్భిణీలు బాలింతలు పిల్లలు చిరుధాన్యాల బోజనం తీసుకుంటే వారిలో పెరుగుదల ఆరోగ్యం బాగుంటుందన్నారు. దీంతోపాటు పాలు, గుడ్డు, తాజా ఆకుకూరలు తదితర వాటిని క్రమం తప్పకుండా తీసుకోవాలని తెలిపారు. ప్రతీ ఒక్కరు తమ ఇంటివద్దకూడా చిరుధాన్యాలతో వంటలు చేసుకుని తినాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ఆయాలు పుష్ప, ఎల్లమ్మ, ఉప్పలమ్మ, కిశోర బాలికలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మనోహర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోచంపల్లిని కలిసిన బొల్లం



**రఘునాథపల్లి, మార్చి25 ప్రభాతవార్త :**
రఘునాథపల్లి మండల అభివృద్ధికోసం ప్రత్యేక నిధులు ఇవ్వాలని బీఆర్‌ఎస్ నేత ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిని జనగామ జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు బొల్లం అజయ్ కలిసి కోరారు. శనివారం హైదరాబాద్‌లోని లింగాల ఘణపురం జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డితోపాటు అజయ్ కలిసి అభివృద్ధికోసం చర్చించారు. రాజకీయాలకు అతీతంగా మండల అభివృద్ధికోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని ఆయన వివరించారన్నారు.

## శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణం



**చిల్పూర్, మార్చి25 ప్రభాతవార్త :**
శ్రీ బుగులు వేంకటేశ్వస్వామి దేవస్థానం చిల్పూర్‌గుట్టలో బుగులు వేంకటేశ్వరస్వామి వార కళ్యాణంను అర్చకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణంలో భక్తులు, గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆలయ ఈవో ఎన్.వెంకట్రావు, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, గ్రామసర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి, శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయసిబ్బంది పాల్గొన్నారు. స్వామివారి కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన దాతలు ముత్తినేని వెంకటేశ్వర్లు, కనకమహాలక్ష్మి, రమాదేవి, హైదరాబాద్ వాస్తవ్యులు పాల్గొన్నారు.

## జనచైతన్య యాత్రను జయప్రదం చేయండి

**జఫర్‌గడ్, మార్చి25 ప్రభాతవార్త :**
బీజేపీ ఆర్‌ఎస్‌ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరికస్తూ సీపీఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. మండలకేంద్రంలో శనివారం జనచైతన్య యాత్ర గోడపత్రికను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27నుంచి 29వరకు జనగామ జిల్లాకేంద్రంలో జనచైతన్య యాత్ర కొనసాగుతుందని, యాత్రకు మండలంలోని కమ్యునిస్టులందరు మేధావులు, రైతులు, కార్మికులు మహిళలు యువత అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాట సుధాకర్, సమ్మయ్య, యాకయ్య, భాస్కర్, కుమార్, షంశుద్దీన్, నీరటి యాదగిరి, ఆకుల జంపయ్య పాల్గొన్నారు.




## పట్టణంలో దొంగల హల్‌చల్

**- రూ.1.82లక్షల విలువైన బంగారం**

**రూ.50వేల నగదు అపహరణ**



**జనగామ, మార్చి25 ప్రభాతవార్త :**
జనగామ పట్టణంలోని వీవర్స్ కాలనీలో గుర్తుతెలియని దొంగలు బంగారం, నగదు దోచుకెళ్లిన సంఘటన శనివారంఉదయం వెలుగుచూసింది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి... జనగామ పట్టణంలోని వీవర్స్ కాలనీలో సాంబరాజు శ్రీనివాస్ ఇంట్లో పుట వెంకటేశ్ అతని భార్య సంధ్యారాణి గత సంవత్సరం నుంచి కిరాయికి ఉంటున్నారని, తన భార్య ఆరోగ్యం బాగాలేక తల్లిగారి ఇంటికి ఏడునూతుల గ్రామానికి పదిహేను రోజుల క్రితం వెళ్లిందని, అతని అత్త,మామ పండుగకు రమ్మని పిలువగా వెంకటేశ్ ఈనెల 21వ తేదీన మధ్యాహ్నం 12గంటల సమయంలో ఇంటికి తాళంవేసి వెళ్లగా శనివారం ఉదయం అతని ఇంటి యజమాని సాంబరాజు శ్రీనివాస్ వెంకటేశ్‌కు ఫోన్‌చేసి మీ ఇంట్లో దొంగలు పడ్డారని చెప్పగా అతను, అతడి భార్య వచ్చి చూసేసరికి వేసిన తాళం పగులగొట్టి ఉందని, అల్మారా లోని బట్టలు కిందపడి ఉన్నట్లు, బీరువా తెరిచి లాకర్‌లో పెట్టిన రెండుతులాల బంగారు నక్లెస్, నాలుగు గ్రాముల చెవికమ్మలు, రెండున్నర గ్రాముల మాటీలు, ఐదు గ్రాముల ఉంగరం మొత్తం రూ.1.82,500విలువగల 36గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.50వేల నగదు గుర్తుతెలియని దొంగలు అపహరించినట్లు ఫిర్యాదులో చేయగా ఎస్ఐ శ్రీనివాస్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి పద్మశాలిసంఘం ఆర్థికసాయం



**పాలకుర్తి, మార్చి25 ప్రభాతవార్త :**
మండలకేంద్రానికి చెందిన చిలకమారి మనోహర్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో శనివారం మండలకేంద్రానికిచెందిన పద్మశాలి పట్టణ సంఘం తరుపున మృతుడి కుటుంబానికి రూ.5వేలు ఆర్థికసాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సిహెచ్.ఉప్పలయ్య, చిదురాల ఎల్లయ్య, కాటబత్తిని రమేష్,సోమేశ్వర్, పి.రమేష్, నాగేశ్వర్, అంజయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌ఎంపీ పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నిక



**పాలకుర్తి, మార్చి25 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ఆర్‌ఎంపీ పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు సంఘం రాష్ట్ర నాయకులు తెలిపారు. శనివారం ఆర్‌ఎంపీ పీఎంపీల సమావేశం నిర్వహించారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడిగా పోగు శ్రీనివాస్, అధ్యక్షుడిగా చిట్యాల వేణు, కార్య దర్శిగా బిర్రు సోమేశ్వర్, ఉపాధ్యక్షుడుగా పి.శ్రీనివాస్, సహాయ కార్య దర్శిగా ఎండి.యాకూబ్, కోశాధికారిగా కె.రాంమ్మూర్తి, సలహాదారు లుగా సిహెచ్.సోమనారాయణ, పుస్కూరి రాజేశ్వర్‌రావు, డి.విజయ్ కుమార్, డి.సంపత్, ఎం.సతీష్, పి.రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈసందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షుడు పోగు శ్రీనివాస్, అధ్యక్షుడు వేణు మాట్లాడుతూ ఆర్‌ఎంపీ పీఎంపీల సమస్యల పరిష్కారం కోసం తమవంతు కృషి చేస్తామని వారు చెప్పారు. తమ నియామకానికి సహక రించిన రాష్ట్ర, జిల్లా, మండల సంఘంకు కృతజ్ఞతలు తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రతపై ప్రతిజ్ఞ

జనగామ టౌన్, మార్చి25 ప్రభాతవార్త : చెత్తరహిత నగరానికి మద్దతు ఇస్తానని జనగామ మున్సిపల్ కమిషనర్ పలువార్డుల ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా జనగామ పట్టణంలోని 18, 21, 24 వార్డులలో జరిగిన ప్రతిజ్ఞ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ జె.రజిత హాజరై వార్డులలోని ప్రజలచే తమ చుట్టు ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూస్తానని, వచ్చేదనంతో ఉంచుకుంటానని, రోడ్లపై చెత్తను వేయకుండా మున్సిపాలిటీకి చెందిన ఆటోకు అందచేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో స్వచ్ఛభారత్ మిషన్, తెలంగాణ పట్టణ ప్రగతి సందేశాన్ని ప్రచారం చేయించేలా, అలాగే బహిరంగ మలమూత్ర విసర్జన, ఇంటిలోని మరుగుదొడ్లు, పబ్లిక్ టాయిలెట్ల వాడకంపై అవగాహన కల్పించడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం నిషేధంపట్ల వార్డులలోని ప్రజలచే ప్రతిజ్ఞ చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో 21వ వార్డు కౌన్సిలర్ కర్రె శ్రీనివాస్, మెప్మా సుల్తాన్, సీవోలు, ఆర్పీలు, పీడీ హర్షవర్ధన్, ఎడీఎంసీ ఎన్. వాణిశ్రీ, తిరుమల, షాహిన సమాఖ్య సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# హనుమాన్ చాలీసా పవిత్రమైనది



రఘునాథపల్లి, మార్చి25 ప్రభాతవార్త : హనుమాన్ చాలీసా పవిత్రమైందని హనుమాన్ చాలీసా పఠిస్తే దోషాలు తొలగి సకల శుభాలు కలుగుతాయని పండితులు శ్రీనివాస్ శర్మ తెలిపారు. శనివారం రఘునాథపల్లి మండలకేంద్రంలోని కోళ్ల రవి గౌడ్ స్వగృహంలో హనుమాన్ స్వామి భక్తులకు భిక్ష స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా హనుమాన్ భక్తులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఆంజనేయస్వామికి ఇష్టమైన వడపప్పు బెల్లం, అరటిపండు వండ్లను నైవేద్యంగా సమర్పించారు. మహాదేవస్వామి ఆలయంలో తెల్లవారుజామున నిత్య పూజలను వైభవంగా నిర్వహించారు. జై హనుమాన్ జైజై హనుమాన్ అంటూనినాదాలు మారుమోగాయి. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్లరవిగౌడ్ దంపతులు ప్రముఖులు కోళ్ల వెంకటయ్యగౌడ్, స్వాములు కొన్నె సతీష్‌స్వామి, కోళ్లసాయికుమార్ గౌడ్, నరసింహాచారి, అశోక్, కోళ్లసందీప్ గౌడ్, దుబ్బాక హరీష్, కర్రె వంశీ, కందుల అనిల్, పెర్నె అనిల్, కరింకొండ నాగరాజ్, కర్రె సన్నీ, దవెర మహేందర్, శగ నితిన్, కందుల గణేష్, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## నిమ్మగడ్డ బేబి అక్క మరణం విప్లవ ప్రతిఘటన ఉద్యమానికి తీరని లోటు

నర్సంపేట, మార్చి 25, ప్రభాతవార్త



నిమ్మగడ్డ సరోజన అలియాస్ బేబక్క మరణం విప్లవ ప్రతిఘటన ఉద్యమానికి తీరని లోటని సిపిఎంఎల్ న్యూడెమాక్రసీ పార్టీ నాయకులు గట్టి కృష్ణ జక్కుల తిరుపతి అన్నారు. శనివారం తన స్వగ్రామమైన కొత్తగూడ మండలం గుండంపల్లిలో గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. కాగా ఆ పార్టీ నాయకులు అమరవీరుల స్థూపం వద్ద భారీ ర్యాలీ నిర్వహించి సంతాప సభ నిర్వహించారు. బేబక్క అంతిమ వీడ్కోలు పలికారు. బేబక్క కుటుంబానికి సంతాప సానుభూతులు తెలియజేస్తూ విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎలకంటి రాజేందర్, తిరుపతి, మల్లయ్య, సారంగపాణి, వీరస్వామి, సంపత్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.


## పేపర్ లీకేజీ కేసును సిబిఐకి అప్పగించాలి

నర్సంపేట, మార్చి 25, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రపబ్లిక్ సర్వీస్ కమీషన్(టీఎస్‌పీఎస్సీ) పేపర్ లీకేజ్ ఘటనపై సిబిఐతో విచారణ చేపట్టాలని బిఎస్పి పార్టీ అసెంబ్లీ అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. శనివారం నర్సంపేట ఆర్డీవో కార్యాలయంలో ఎమ్మెల్యే వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేతకాని తనం వల్లే తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్‌లో పేపరు లీకేజి జరిగిందని ఆరోపించారు. పేపర్ లీకేజి సంఘటనకు సంబంధించి ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్రంలోని 30లక్షల మంది నిరుద్యోగులకు సమాధానం చెప్పాలని, రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని తప్పు చేసిన వారు ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాసాని రమేష్, బుర్రి సాగర్, నాయకులు తడుగుల శ్రీకాంత్, తప్పెట్ల వినయ్, ఎడ్ల శశికుమార్, రాకేష్, భరత్, అభినాస్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల గృహ లక్ష్మికి రూ.5లక్షలు మంజూరి చేయాలి

చెన్నారావుపేట, మార్చి 25, ప్రభాతవార్త



దివ్యాంగుల గృహలక్ష్మికి ఐదు లక్షలు మంజూరు చేయాలని దివ్యాంగుల జేపీసీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ పల్లకొండ కుమారస్వామి డిమాండ్ చేశారు. శని వారం చెన్నారావుపేట మండల కేంద్రంలో దివ్యాంగుల ముఖ్య కార్యకర్తల సమావేశం రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ పల్లకొండ కుమారస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో దయనీయ స్థితిలో దివ్యాంగులు పూట గడవక కొట్టుమిట్టాడుతున్నారని సీఎం కేసిఆర్ కరుణ చూపి గృహ లక్ష్మికి ఐదు లక్షలు రూపాయలు మంజూరు చేయాలని కోరుతున్నామన్నారు. దివ్యాంగుల జేపీసీ రాష్ట్ర నాయకులు దేవర రాజు, జిల్లా నాయకులు దారావత్ రమేష్, రాజు, అనిల్, సతీష్, సుధాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనంపై సమీక్షా సమావేశం

చెన్నారావుపేట, మార్చి 25, ప్రభాతవార్త

త్వరలో చేపట్టబోయే బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంపై శనివారం సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. పది గ్రామాలకు ఒక క్లస్టర్ చొప్పున, 30 గ్రామాలకు మూడు క్లస్టర్లుగా విభజించి సమ్మేళనాలు జరుగుతాయని కృష్ణారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి బాదావత్ విజేందర్, జడ్పిటిసి బానోతు పత్తినాయక్, జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, క్లస్టర్ ఇంచార్జిలు సీనియర్ నాయకులు కేతిరి వీరారెడ్డి, జున్నుతుల రాంరెడ్డి, తూటి శ్రీనివాస్, బాల్నె వెంకన్న, కంది కృష్ణచైతన్య, మురహరి రవి, బజ్జూనాయక్, తొగరు చెన్నారెడ్డి, చింతకింది వంశీ తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి వార్త



## సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలము



చిల్పూర్, మార్చి25 ప్రభాతవార్త : శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానం చిల్పూర్ గుట్టలో సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం అంగడిలో పశువుల క్రయ విక్రయం, దుకాణ పనులు వసూలు హక్కు (ఆదివారం అంగడి) ఏప్రిల్ 1నుంచి 2023నుంచి మార్చి 31,2024వరకు నిర్వహించగా చిల్పూర్ గుట్టకు చెందిన మూలా లావణ్య నాగరాజు రూ.6.57లక్షలకు హెచ్చుపాట పాడి కైవసం చేసుకున్నారు. మొక్కుబడి వస్త్రాములు పోగుచేసుకున్న హక్కు, కొబ్బరి ముక్కలు పోగుచేసుకునే హక్కు, తలనీలాల వేలంపాట దారులు ఎవరు రానందున వాయిదా వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో ఎన్.వెంకట్రావు, దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి చిందం వంశీ, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, డిప్యూటీ తహసీల్దార్ ఖాసీంనాయక్, సర్పంచ్ ఉద్దెమారిరాజ్‌కుమార్, ఆలయ మాజీ చైర్మన్ మూల నాగరాజు, పుట్ట అంజనేయులు, తౌటి సునీల్, గ్రామస్తులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి



రఘునాథపల్లి, మార్చి25 ప్రభాతవార్త : వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా కొయ్య మల్లేశ్, బొక్క రామ చంద్రయ్య మాట్లాడుతూ గత ఇరవై ఏళ్లుగా రాష్ట్రంలో మహిళా సాధికార మహిళా సహకార అభివృద్ధికోసం ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువ చేసే వారిని ప్రభుత్వం గుర్తించాలని వారు డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో జేరిపోతుల సుధాకర్, కెతావత్ వీరునాయక్, రంగు శ్రీనివాస్‌గౌడ్, మచ్చ అబ్బయ్య, వివోఏ గుగులోతు వీరునాయక్, గొల్లపల్లి వెంకటస్వామి పాల్గొన్నారు.

## తొగర్రాయి పాఠశాలకు ఫ్రిజ్ అందజేత



దుగ్గొండి, మార్చి 25, ప్రభాతవార్త

మండలంలోని తొగర్రాయి ప్రాథమిక పాఠశాలకు వరంగల్ రోటరి క్లబ్ ఆధ్వర్యంలో రిఫ్రిజిరేటర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా రోటరి క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ రామగిరి రవీందర్ మాట్లాడుతూ రోటరి క్లబ్ నిరుపేద విద్యార్థులకు అండగా ఉండి అనునిత్యం సేవలందిస్తుందన్నారు. నిరుపేద విద్యార్థులు ఎవరు కలత చెందవద్దన్నారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకునే విధంగా చేస్తామన్నారు. నీకంటి మౌనిక, ప్రవీణ్ వారి కుమారుడు నేలంటి విహాన్‌తేజ పుట్టిన రోజు సందర్భంగా రాపర్తి శ్రావణి ఫణీందర్ పుట్టిన రోజు సందర్భంగా అందజేస్తున్నామన్నారు. వేసవిలో విద్యార్థులు వేసవి తాపాన్ని తగ్గించేందుకు ఈ చల్లటి పానియాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వడ్డెపెల్లి పద్మశ్రీ, రోటరి క్లబ్ సెక్రటరి అనంతుల కుమారస్వామి, మద్దాల జ్యోతి, పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, రాంమూర్తి, వెంకటేశ్వర్లు, సారయ్య, రఘు, శ్రీనివాస్, రమాదేవి, వీరస్వామి, నీరజ, తిరుపతి, సుశీల, రుగ్మిత్‌కౌర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఎంపిడివో కార్యాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర హోంమత్రి

*టేకుమట్ల, మార్చి 25, ప్రభాతవార్త*

నూతనంగా ఏర్పాటైన టేకుమట్ల మండలానికి మంజూరైన ఎంపిడివో కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమ్మద్ అలీ శనివారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం నూతన జిల్లాలు మండాలలను 2016 అక్టోబర్ 11వ తేదిన ప్రకటించినప్పటి నుండి టేకుమట్ల ఎంపిడివో కార్యాలయం లేక వైద్య ఆరోగ్య శాఖ సంబందించిన సబ్ సెంటర్లో ఎంపిడివో పరిపాలన విభాగం పని చేసిందని, ఇటీవల కాలంలో ఎంపిడివో కార్యాలయం లేక పరిపాలన విధుల నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రాను కోరగా ఎంపిడివో తాత్కాలిక భవన నిర్మాణం కోసం 28లక్షల రూపాయల మంజూరు చేశారని, అట్టి భవనాన్ని గ్రామ పంచాయితీ పై అంతస్తులో నిర్మించడం జరిగిందని, టేకుమట్ల నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం సందర్భంగా చేసిన హోంశాఖ మంత్రి మహమ్మద్ అలీ లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, భూపాలపల్లి జెడ్పిచైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని, ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, ఎంపిడివో పనస అనిత, ఎంపిఓ సురేష్, టేకుమట్ల సర్పంచ్ పొలాల సరోత్తమ్ రెడ్డి, స్థానిక ఎంపిటిసి సభ్యులు అది సునిత రఘు, ఆయా గ్రామాల సర్పచులు ఎంపిటిసీలు తదితరులు పాల్గోన్నారు.



## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై అవగాహన

*టేకుమట్ల, మార్చి 25, ప్రభాతవార్త*



మండలంలోని సోమనపల్లి గ్రామంలో పోషణ పక్షం వారోత్సవాల సందర్భంగా అంగన్వాడి టీచర్ దూడపాక తిరుమల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిరుధాన్యాలపై సమగ్ర శిశు అభివృద్ధి సంస్థ సూపర్వైజర్ సరోజ మాట్లాడుతూ ఐరన్ సంబంధించిన ఆహార పధార్థాలు, ఆకుకూరలు, రాగులు కొర్రలు, సామల, అరికెలు జొన్నలు, సజ్జలు లాంటి చిరుధాన్యాలు ప్రతిరోజు తింటే ఏ వ్యాది అయినా అరు నెలలాల్లో నిర్మూలించుకోవచ్చు, అని అన్నారు. చిరుధాన్యాలు పోషకాలు ప్రతిరోజు మనం తీసుకొనే ఆహారంలో ఉండేలా చూసుకోవాలని పోషకాహారం పోషక విలువలు న్యూట్రి గార్డెన్స్ పెంచుకోవాలని మహిళలో, కిషోరబాలికలో, పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు. ఆశ కార్యకర్త వలుస రమ, ఆయా రాజమ్మ, గర్భిణీ స్త్రీలు పిల్లలు తదితరులు పాల్గోన్నారు.

## పలు గ్రామాలకు జిల్లా స్థాయి అవార్డులు

*పర్వతగిరి మార్చి 25, ప్రభాతవార్త*



జాతీయ పంచాయతీ అవార్డ్స్ 2023లో భాగంగా పర్వతగిరి మండలం నుండి ఏనుగల్, కొంకపాక గ్రామపంచాయతీలకు జిల్లా స్థాయి అవార్డులు దక్కడం జరిగింది. పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జడ్పి చైర్ పర్సన్ గుండు సుధారాణి చేతుల మీదుగా సర్పంచ్ దుమ్మచెట్టి సంధ్యారాణి, నర్సింగం, పంచాయతీ సెక్రటరీ గూగుల్‌లోకి యాకుబ్‌పాషా అవార్డును అందుకున్నారు. అలాగే కుంకపాక సర్పంచ్ రమేష్, పంచాయతీ సెక్రటరీ హుస్సేన్ జిల్లా స్థాయి అవార్డు శాలువాతో సత్కరించారు. వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, మేయర్లు, పీడీ, డీపీవోలు, జిల్లాలకు సంబందించిన ఎంపిడివోలు, పర్వతగిరి ఎంపిడివో చక్రాల సంతోష్కుమార్, ఎంపివో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల పోషకాహారంపై అవగాహన

*పర్వతగిరి, మార్చి 25, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో కేజీబీ హైస్కూల్‌లో పోషణ పక్షం సందర్భంగా చిరుధాన్యాల వలన లభించే పోషకాహారం గురించి అవగాహన సదస్సు సిడిపి సూపర్వైజర్ ఆద్వర్యంలో ఎస్‌వో మాధవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు మాట్లాడుతూ చిరు ధాన్యాలు బలవర్ధకమైన ఆహారం అని పిల్లలు చదువుతో పాటు పోషకాలతో కూడిన బలవర్ధకమైన ఆహారం తీసుకుంటేనే ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. ప్రిన్సిపాల్, ఏఏఎన్ం, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, టీచర్స్ పాల్గొన్నారు.



## ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తున్న బీజేపీ ప్రభుత్వం

**-బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వినయ్‌బాబు**

*బయ్యారం, మార్చి25, ప్రభాతవార్త*



భావవ్యక్తీకరణ స్వేచ్చను హరిస్తూ ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తుంది బీజేపీ ప్రభుత్వమని తెలంగాణ బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్త వినయ్‌బాబు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రికి ఓబిసి అనిఇప్పుడు గుర్తుకు వచ్చిందా ఓబిసిలు వేల మెడికల్‌సీట్లు కోల్పోయినప్పుడు మోడికి ఓబిసి అని ఎందుకు గుర్తుకురాలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్‌పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ కర్ణాటక ఎన్నికల ప్రచారంలో భాగంగా లలిత్‌మోడి, నీరవ్‌మోడిలు వెలకోట్లు ఎగ్గోట్టి విదేశాలకు పారిపోతూ ఉంటే కాపాలదారుడిని అని చెప్పుకునే మోడి దొంగలకాపు కాస్తున్నాడని అనడంతో దాన్ని తప్పుగా భావించి పార్లమెంట్ సభ్యత్వానికి అనర్హత వేటు వేయడం 19వ ఆర్టికల్ ప్రకారం బావ వ్యక్తీకరణ స్వేచ్చను హరింపచేయడమేనని అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని తూట్లుపోడుస్తూ బీజేపీ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని, దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ సంస్థలన్నింటిని ప్రైవేట్‌పరం చేస్తూ అదాని, అంబాని లాంటి వారికి దేశసంపదను దారాదత్తం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక రైతు రూ.30వేలు అప్పు చెల్లించకపోతే ఇల్లు, సామాన్లు జప్తుచేస్తే పరిస్థితి ఉన్న ఈ దేశంలోనే వేలకోట్లు అప్పులు తీసుకొని దేశాన్నివిడిచిపోతునన్న వాళ్లను బీజేపి ప్రభుత్వం ఏమిచేయలేకపోగా వారికి వత్తాసు పలకడం ఎంతవరకు సమంజసం అని దుయ్యబట్టారు. ఇలాంటివన్ని ప్రశ్నిస్తున్న రాహుల్‌గాంధీని పార్లమెంట్ సభ్యత్వానికి అనర్హతవేటు వేయడం ప్రజాస్వామ్యానికి ఇది గొడ్డలిపెట్టు అని అభివర్ణించారు. దేశంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కేంద్రబిజేపి ప్రభుత్వాన్ని యువత క్షమించరని వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని కొత్తవినయ్‌బాబు హెచ్చరించారు.

## ములుగు జడ్పీ చైర్మన్ సహకారం మరువలేనిది

**మల్లంపల్లి సర్పంచ్ చంద కుమారస్వామి**

*ములుగు, మార్చి 25, ప్రభాతవార్త :*



మల్లంపల్లి గ్రామాభివృద్ధిలో ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ సహకారం మరువలేనిదని గ్రామ సర్పంచ్ చంద కుమార స్వామి అన్నారు. ములుగు జిల్లా స్థాయిలో దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారం అందుకున్న తరువాత ఆయన ప్రభాతవార్తతో ప్రత్యేకంగా మాట్లాడారు. తాను మల్లంపల్లి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైనప్పటి నుండి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నానని తెలిపారు. అలాగే తాను మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా అలుపెరుగక గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామంలో ఇప్పటి వరకు సిసి రోడ్లు, సైడ్ డ్రైన్‌లు కొంతమేరకు ఏర్పాటు, ప్రజలకు త్రాగునీటిని అందించడంతో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంలో కృతార్థుడినయ్యానని సర్పంచ్ తెలిపారు. గ్రామంలోని మహిళలకు సులబ్ కాంప్లెక్స్ నిర్మాణం చేశానని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో పల్లె ప్రగతి కార్యక్రమంలో స్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డు ఏర్పాటు తో పాటు గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ స్థలం చుట్టూ అన్ని హద్దులతో పాటు, ఫెన్సింగ్ ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. గ్రామంలో ఎప్పటికప్పుడు సానిటేషన్ పనులు చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. యువకులకు వ్యాయామం, క్రీడలకు గాను గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేశామన్నారు. మల్లంపల్లి గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో మధ్యాహ్న భోజనం, డ్రింకింగ్ వాటర్ గురించి, టాయిలెట్స్ గురించి చర్యలు చేపెట్టినట్లు ఆయన వివరించారు. మన ఊరు మన బడిలో పాఠశాలను మరింత అభివృద్ధి చేస్తూ నిరుపేద పిల్లలకు కార్పోరేట్ స్థాయి విద్యను అందించేందుకు తనవంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ముస్లింలకు నిత్యవసర సరుకుల పంపిణి చేసిన విప్

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం మైనార్టీ డ్రైవర్లకు నిత్యవసర సరుకులను ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అందజేశారు. శనివారం చోటీ మసీదు పక్కన ముస్లిం డ్రైవర్లకు ఇత్తిహాద్-ఉల్-ముసల్మాన్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నితస్యవసర సరుకులను పంపిణి చేశారు. ఈసందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పవిత్ర రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకుందామని తెలుపుతూ ఆపదలో ఉన్న సాటి డ్రైవర్ కడుపు నిండాలని దృఢ సంకల్పంతో ఇత్తిహాద్ ఉల్ ముసల్మాన్ డ్రైవర్స్ అసోసియేషన్ చేపట్టిన కార్యక్రమాన్ని అభినందిస్తూ వారికి ఎప్పుడు అండగా ఉంటానని తెలుపుత 50మంది నిరుపేద డ్రైవర్లకు ఐదు వేల రూపాయలు విలువ గల నిత్యవసర వస్తువులు అందించినందుకు వారికి అభినందిస్తూ ఎల్లప్పుడు కలిసి కట్టుగా ఉండాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో 59వ డివిజన్ ప్రెసిడెంట్ సుహాస్, రఫీక్, అన్సర్, జాఫ్ఫార్, హుస్సేన్ తదితరులు పాల్గోన్నారు.



# దేశంలో ఫాసిస్ట్ పాలన సాగుతుంది

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ప్రభాతవార్త

దేశంలో బీజేపీ ప్రభుత్వం పాసిస్ట్ పాలన కొనసాగిస్తుందని సిపిఎం కేంద్రకమిటీ సభ్యుడు జి.నాగయ్య అన్నారు. శనివారం అలువాల వీరన్న అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ పాలన వచ్చి తొమ్మిది సంవత్సరాలు కావోస్తున్నా పాలనలో నాటి బ్రిటిష్ నియంతృత్వ పాలన పునరావృతం అవుతుందని విమర్శించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి ప్రజలంతా ఏకంకావాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో బీజేపీ పాలన సాగుతుందని, ఇది దేశానికి



ప్రమాధకరం అన్నారు. ప్రశ్నించేగొంతులపై దాడులు, దౌర్జన్యాలు, రాచరిక పాలన చేస్తున్నది మోదీ ప్రభుత్వం అని దుయ్యబట్టారు. ఇలాంటి పరిస్థితుల్లో అన్నిశక్తులను కూడగట్టి వచ్చేఎన్నికల్లో బీజేపీని ఓడించి తరిమికోట్టాలని పిలుపునిచ్చారు. జిల్లాకార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. జనచైతన్యయాత్ర ఈ నెల 17న వరంగల్‌లో ప్రారంభమై 29న హైద్రాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద ముగిసే సందర్భంగా జరిగే భారీ బహిరంగసభకు వేలాదిగా ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు శెట్టి వెంకన్న, సూర్ణపు సోమయ్య, గునిగంటి రాజన్న, ఆకుల రాజు, కందునూరి శ్రీనివాస్, ఆంబోతు వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు మంద రాజన్న, పాపారావు, సమ్మెట రాజమౌళి, సీతారాం, కుంట ఉపేందర్, దుడ్డెల రాంమూర్తి, కుర్ర మహేష్, గునిగంటి మోహన్, కోటయ్య, అశోక్, హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వ కనుసన్నల్లోనే తీర్పు :బెల్లయ్య నాయక్

బయ్యారం మార్చి 25ప్రభాతవార్త

రాహుల్‌గాంధీపై గుజరాత్ కోర్టులో శిక్ష పడ్డవిదానం చూస్తుంటే బిజెపి ప్రభుత్వ కనుసన్నల్లోనే ఈతీర్పు వచ్చినట్లుగా బావించాల్సి వస్తుందని ఎందుంటే స్థానికంగా ఉన్నజడ్జిని బదిలీ చేసి మరోజడ్జిరావడం, ఇయరింగ్ చేసిన జడ్జి బదిలి. మరో జడ్జి వచ్చి శిక్ష విదిస్తాడు ఇయరింగ్ వినని జడ్జి ఎలాశిక్ష విదిస్తారని అందుకే అనుమానాలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ అదివాసీ జాతీయ ఉపాద్యక్షులు బెల్లయ్యనాయక్ అన్నారు. శనివారం ఇక్కడ విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ కర్నాకటలో జరిగిన సభలో నీరబ్‌మోడి, లలిత్‌మోడిలు ప్రజలసొమ్మును బారత బ్యాంకులను లూటిచేసి దోచుకుని విదేశాలకు పారిపోయిన మోడిలే దేశసంపదను దోచుకుంటున్నారని వీరిని శిక్షించాల్సిన ప్రభుత్వం కాపాడుతుందని, దీనికి సంబందంలేని గుజరాత్‌కు చెందిన బిజెపి ఎమ్మెల్యేపూర్ణేశిమోడితో కేసు పెట్టించి దానిని అదారం చేసుకుని జడ్జి 2ఏండ్లు శిక్ష వెయ్యడం



కావాలనే ఉద్దేశ పూర్వకంగానే ఒక పథకం ప్రకారమే మోడి ప్రభుత్వ కనుసన్నల మేరకే ఈ తీర్పు వెలువడిందని మోడి డైరెక్షన్‌తోనే రాహుల్ సభ్యత్వం రద్దుఅయిందని తెలిపారు. దోపిడిచేసి పారిపోయిన వారి నుండి నల్లదనం తెస్తానని ఎన్నికలవాగ్దానం చేసి అదికారంలోకి రాగానే అ దోపిడి దారులకే కొమ్ముకాస్తూ వారిని కాపాడుతున్న తీరును రాహుల్ గాంధీ ప్రశ్నిస్తే భరించలేని మోడి ఈలాంటి చర్యలకు పాల్పడుతూ బారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి మంచింది కాదన్నారు. మోడి అర్ఎస్ఎస్ బావజాలంను అమలు అమలు చెయ్యాలని చూస్తున్నారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. రాహుల్‌కు శిక్షవెయ్యడం అప్రజాస్వామికమని దీనిని తాముతీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గుగులోత్ వెంకట్‌నాయక్, మేకలవీరన్న, వీరభద్రంగౌడ్, శంకర్, స్థానిక నాయకులు బానోత్ రాము నాయక్, జూలకంటి సీతారాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కోటి, తగిర సత్తిరెడ్డి, రవి తదితరులు ఉన్నారు.

## రాహుల్‌గాంధీపై అనర్హతవేటు హేయమైన చర్య



డోర్నకల్, మార్చి25, ప్రభాతవార్త

దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షాల నోరు నొక్కడానికే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై లోకసభ అనర్హత వేటు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. అదాని కుంభకోణంపై చర్చించకుండా బీజేపీ అన్నిరకాల ప్రయత్నాలు చేస్తుందని ప్రధానిమోదీ చక్రవర్తిలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రధానిమోదీ రాహుల్‌గాంధీకి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసం శేఖర్, కరుణాకర్‌రెడ్డి, పగడిపాల వెంకటేశ్వర్లు, సమీర్‌జైన్, ఎండి ఖాసీం, బీమానాయక్, తాళ్లపల్లి రాము, వినోద్, శ్రీనివాస్, శ్యాం, గోపి, పీటర్ పాల్గొన్నారు.



## పల్లెలే పట్టుకొమ్మలు



కురవి, మార్చి25, ప్రభాతవార్త

దేశానికే పల్లెలే పట్టుకొమ్మలనిఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ అన్నారు. శనివారం ఉత్తమ గ్రామపంచాయతీలకు మండలపరిషత్ కార్యాలయంలో అవార్డులను ప్రధానం చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పల్లెల్లో అభివృద్ధి జరిగినప్పుడే దేశం పురోగతి సాదిస్తుందన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటి నుండి సీఎం కేసీఆర్ తండాలను గ్రామపంచాయతీలుగా చేసి నిధులు మంజూరుచేసి గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారన్నారు. కురవి, కందికొండ గ్రామాలకు ఉత్తమ గ్రామపంచాయతీలుగా అవార్డులను అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపిపి పద్మావతిరవినాయక్, డోర్నకల్‌ఎంపిపి బాలునాయక్, జెడ్పిటిసి కమలారామనాథం, ముండ్లరమేష్, తోట లాలయ్య పాల్గొన్నారు.

## గర్భిణీలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలి

కురవి, మార్చి25, ప్రభాతవార్త

గర్భిణీలు, బాలింతలు పౌష్టిక ఆహారాన్ని తీసుకున్నప్పుడే ఆరోగ్యవంతంగా ఉంటారని జిల్లా ట్రైనీ కలెక్టర్ అన్నారు. శనివారం మండలంలోని నలెల్ల అంగన్వాడీ కేంద్రంలో మానుకోట మహిళ శిశుమానోత్సవాల్లో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన, అక్షరభ్యాసం, గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యువో, సిడిపివో, సూపర్‌వైజర్, సర్పంచ్, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## రోగనిరోదక శక్తిని పెంచేందుకే న్యూట్రిషన్ కిట్లు



మరిపెడ, మార్చి25, ప్రభాతవార్త

బాలికల్లో రోగనిరోదకశక్తిని పెంచేందుకే ప్రభుత్వం ఆయుష్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ చేపట్టిందని కేజీబివి పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి అన్నారు. శనివారం మండలంలోని గిరిపురం క్రాస్‌రోడ్ వద్ద ఉన్న కేజీబివి పాఠశాలలోని బాలికలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్యఆరోగ్యశాఖ ద్వారా పంపిణీ చేస్తున్న న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. న్యూట్రిషన్ కిట్లు పిల్లల్లో జ్ఞాపకశక్తి, మానసికశక్తిని అదిగమించేందుకు దోహదపడుతాయన్నారు. ఎటువంటి దుష్పరిణామాలు లేఇన వైద్యవిదానమే ఆయుష్ వైద్యవిదానం అని అన్నారు. ఈ కిట్ల పంపిణీలో వైద్యాధికారులు డాక్టర్ విజయేందర్, రాజు, రమేష్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానుకోటను పరిశుభ్రంగా ఉంచుతాం



మహబూబాబాద్, మార్చి25, ప్రభాతవార్త

మహబూబాబాద్ పట్టణాన్ని అన్ని హంగులతో పరిశుభ్రంగా ఉంచుతామని మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి అన్నారు. శనివారం స్వచ్ఛసర్వేక్షన్‌లో భాగంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతోత్సవ్ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. మెప్మా, ఆర్పిలతో కలసి పబ్లిక్‌టాయిలెట్‌లపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మున్సిపాలిటిలో స్వచ్ఛభారత్‌మిషన్, తెలంగాణ పట్టణ ప్రగతి సందేశాన్ని ప్రచారంచేస్తామన్నారు. పరిశుభ్రతవైపు తాము వేసేఅడుగు మహబూబాబాద్ మున్సిపాలిటీని పరిశుభ్రంగా మార్చడంలో సహాయపడుతుందన్నారు. అనంతరం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని సిబ్బందితో కలసి ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ క్రాంతి, మెప్మా సిఎల్ ఆర్పిలు జహెరా, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన యెగా శిక్షణా తరగతులు



మహబూబాబాద్, మార్చి25, ప్రభాతవార్త

సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లాస్థాయి వ్యాయామ ఉపాద్యాయులకు నిర్వహిస్తున్న యెగా శిక్షణ తరగతులు ముగిశాయి. శనివారం జరిగిన ముగింపు కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి పి.రామారావు హాజరై మాట్లాడుతూ.. ప్రతిరక్షణ వ్యవస్థలో వ్యాయామ ఉపాద్యాయుల ప్రొత్సహంతో ఎంపిక అవుతారని, అదేవిధంగా ప్రపంచస్థాయిలో గుర్తింపురావడానికి క్రీడలు ముఖ్యమని ఆ క్రీడాకారులను తయారుచేసే విదానం వ్యాయామ ఉపాద్యాయులదే అన్నారు. అట్టి వ్యాయామ ఉపాద్యాయులు నేటి విద్యావ్యవస్థలో ముఖ్యభాగం అని కొనియాడారు. శిక్షణకు జిల్లాలోని 86మంది వ్యాయామ ఉపాద్యాయులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు కోఆర్డినేటర్‌గా ఎంఎంవో బుచ్చయ్య, ఎస్‌జీఎఫ్ సెక్రటరీగా జ్యోతిలు శిక్షణ తరగతులను పర్యవేక్షించారు. అనంతరం శిక్షణ ఇచ్చిన నారాయణరెడ్డి, శివరామ్‌లను శాలువాలతో సత్కరించారు.

# చిరు దాన్యాలతో ఆరోగ్యానికి మేలు

నెల్లికుదురు( ఇనుగుర్తి), మార్చి 25, ప్రభాతవార్త





అనేక పోషకాలు కలిగిన చిరుదాన్యాలు గర్బినీలు, బాలింతలు, చిన్నారులకు ఇలా ప్రతి ఒక్కరికి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అంగన్‌వాడీ సూఫర్‌వైజర్ మల్లీశ్వరీ అన్నారు. శనివారం మండలంలోని చిన్ననాగారం గ్రామంలో మహిళా శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో గర్బిణీ మహిళలు, బాలింతలకు చిరుదాన్యాలపై అవగాహణ కల్పించారు. ఈ సందర్బంగా ఆమే మాట్లాడుతూ.....పోషకాలు కలిగిన చిరుదాన్యాల వివరాలు,ఉపయోగం గురించి వివరించారు. అనంతరం అక్షరాభ్యాసంతోపాటు అన్నప్రాస వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి గుగులోతు లక్ష్మన్, ఎఎన్‌ఎం అలివేలు, అశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు కవిత, శ్రీలత గర్బిణిలు, బాలింతలు పలువురు పాల్గొన్నారు.

## తొర్రూరులో...

తొర్రూరు రూరల్ : సమాజంలో గర్బిణీలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించినప్పుడే ఎంతో మేలు జరుగుతుందని సర్పంచ్ కడెం యాకయ్య అన్నారు. శనివారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో మహిళా శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో గర్బిణీ మహిళలు, బాలింతలకు చిరుదాన్యాలపై అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు నెలల పిల్లలకు అన్నప్రాసన, మూడు సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాసం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. రోజువారి ఆహారంలో చిరుదాన్యాలు కొర్రెలు, సజ్జలు, జోన్నలు, రాగులు వంటివి ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎస్‌కె గౌసియా, ఏఎన్‌ఎం కమల, శారధ, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పద్మ, సరోజన, కవిత, అలివేలు, వసంత తదితరులు పాల్గొన్నారు.

## దంతాలపెల్లిలో...

దంతాలపెల్లి : పౌష్టిక ఆహారం తీసుకోవడం వలన గర్బిణీ మహిళలు, బాలింతలు, బాలబాలికలు ఆరోగ్యంగా ఉంటారని ఎంపిపి ఒలాద్రి ఉమమల్లారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వేములపల్లి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌లో మానుకోట మహిళా శిశుమాసోత్స వాలలో భాగంగా పౌష్టిక విలువలు కలిగిన చిరుధాన్యాలు ఎలా తీసుకోవాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్ నీరజ, అంగన్వాడీలు పద్మ, స్వరూప, మంగతాయి, విజయలక్ష్మి, విమల, ఆయాలు వెంకటలక్ష్మి, లక్ష్మి, వెంకటమ్మ, రమణ, ఆశాకార్యకర్తలు స్వర్ణలత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## కరాటే శిక్షణ తరగతులు

దంతాలపల్లి, మార్చి25, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థినిలకు కరాటేలో నెలరోజులపాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఎసిజిఎ మందుల శ్రీరాములు అన్నారు. శనివారం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న కరాటే పోటీలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. పరీక్షల నిర్వహణలో భాగంగా సీసీకెమెరాలను పంపిణీ చేయడం ఆనందదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు బి.శ్రీనివాస్, ఉపాద్యాయ కార్యదర్శి హర్షవర్ధన్‌రెడ్డి, ఉపాద్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## పడమటిగూడెంలో సిసిరోడ్డు పనులు ప్రారంభం

నర్సింహులపేట, మార్చి 25, ప్రభాతవార్త



మండలంలోని పడమటిగూడెం గ్రామంలో చేపడుతున్న సిసిరోడ్డు పనులను సర్పంచ్ జొన్నగడ్డ యాదలక్ష్మి, ఎంపిటీసి సభ్యుడు పాతూరి మధూకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ సహాకారంతో గ్రామంలో అంతర్గత సిసిరోడ్లు వేసుకోగలుతున్నామన్నారు. ఉపాధిహామీ నిధుల నుండి రూ.5లక్షలు, 15వ ఆర్ధికసంఘం నిధుల నుండి 2.5లక్షలతో వ్యయంతో 190మీటర్లతో గ్రామంలోని పిట్టల లింగయ్య ఇంటి నుండి ప్రభాకర్‌రెడ్డి ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ నాయకులు చిమ్ముల వెంకట్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అక్కిరెడ్డి వెంకట్‌రెడ్డి, పిట్టల లింగయ్య,జొన్నగడ్డ వెంకన్న, యాకేష్, వెంకట్‌రెడ్డి, చిర్ర మధు, జెక్కి మురళి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాలను నెరవేర్చడానికి కృషిచేయాలి

నర్సింహులపేట, మార్చి 25, ప్రభాతవార్త



ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చుడానికి అధికారులు,ప్రజలు కృషిచేయాలని స్వచ్ఛభారత్ జిల్లా కోఆర్డినేటర్ రవి కుమార్ అన్నారు. శనివారం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో స్వచ్ఛభారత్ మిషన్ పెజ్..2లో బాగంగా మరుగుదొడ్ల వాడకం,తడి పొడిచెత్త సేకరణ,ప్లాస్టిక్ నియంత్రణ ఇలా పలు అంశాలపై ఉపయోగించుకునే విదానంపై 3రోజుల సర్వేలో బాగంగా నలుగురు సభ్యులతో కూడిన బృందంచే సర్వే నిర్వహించి సర్పంచ్ అధ్యక్షన గ్రామసభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నర్సయ్య మాట్లాడుతూ....ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు ఉపయోగించుకుని ఆరోగ్యవంతమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలన్నారు. గ్రామంలో 90% మరుగుదొడ్లు వాడుతున్నారని, 100%శాతినికి కృషిచేయాలన్నారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సోంలాల్, పంచాయతీ కార్యదర్శులు,అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

## మహాధర్నాకు కదలిన బిజేపి శ్రేణులు

తొర్రూరు రూరల్, మార్చి 25, ప్రభాతవార్త



ఇటీవల బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పెద్దల కక్కుర్తి వలన ఎంతోమంది నిరుద్యోగులు పేపర్ లీకేజీతో రోడ్డున పడ్డారని అలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ తలపెట్టిన ఛలో హైద్రాబాద్ నిరుద్యోగ మహాధర్నాకు డివిజన్‌కేంద్రం నుండి బీజేపీ శ్రేణులు శనివారం కదలివెళ్లారు. వెళ్లినవారిలో జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు, పట్టణ అధ్యక్షుడు పల్లె కుమార్, వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, బొమ్మనబోయిన కుమార్, రాజ్‌కుమార్, రవి, సతీష్, సిరికొండ సంపత్, పల్లె సందీప్, శివ, సుమన్, ప్రేమ్ తదితరులు ఉన్నారు.

## తొర్రూరు వార్త

## చక్రవర్తిలా వ్యవహరిస్తున్న మోదీ

### -పిసీసీ మాజీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వర్‌రావు

తొర్రూరు రూరల్, మార్చి 25, ప్రభాతవార్త



దేశంలో ప్రధాని నరేంద్రమోదీ మద్యయుగం చక్రవర్తిలా వ్యవహరిస్తూ పరిపాలన కొనసాగిస్తున్నారని టిపిసిసి మాజీ సభ్యులు ముత్తినేని సోమేశ్వర్‌రావు అన్నారు. శనివారం డివిజన్‌కేంద్రంలోని ఆయన మాట్లాడుతూ.. కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం 30రోజులు సమయం ఇచ్చినప్పటికీ కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీపై పార్లమెంట్‌లో అనర్హత వేటు వేయడం కక్ష్యసాదింపు చర్య అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భారత్‌జోడో యాత్ర ద్వారా రాహుల్‌గాంధీ ఇమేజ్ దేశంలో పెరుగడం వలన జీర్ణించుకోలేని బీజేపీ ఇలాంటి కక్ష్యసాదింపు చర్యలకు పాల్పడుతుందని రానున్న రోజుల్లో ప్రజలు మోదీ నియంత పాలనకు బుద్ధిచెబుతారని హితవుపలికారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు చెవిటి సుధాకర్, కోటిగిరి సుదర్శన్, కాందాటి అచ్చిరెడ్డి, పట్టణ అద్యక్షుడు సోమ రాజశేఖర్, దికొండ శ్రీనివాస్, బొలగాని శ్రీనివాస్, సమ్మయ్య, రాజు, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## బిల్లులు రావు... ఉద్యోగులకు జీతాలు రావు

నర్సింహులపేట, మార్చి 25, ప్రభాతవార్త

గ్రామపంచాయతీ సర్పంచ్‌లకు బిల్లులు రావు, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు సక్రమంగా జీతాలు రావని బిజేపి రాష్ట్ర నాయకులు ఏ.సూర్యప్రకాష్ రాష్ట్రప్రభ్వ తీరుపై మండిపడ్డారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ....కేవలం గ్రామపంచాయతీలు కేంద్ర ప్రభుత్వం అందించే 15వ పైనాన్సు,ఎన్‌అర్ఈజిఎస్ నిధులతొనే గ్రామపంచాయతీల్లో అభివృద్ది జరుగుతుందన్నారు.రాష్ట్రప్రభుత్వం నయాపైస కూడ ఇవ్వకపోవడంతో సర్పంచ్‌లు అప్పులపాలై ఆత్మహాత్యలకు పాల్పడుతున్నారన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రశ్నించే మీడియా గొంతు నొక్కుతుందన్నారు.ఇది రాజ్యాంగానికి విరుద్దం అన్నారు.

## విద్యార్ధినిలకు పోషణ పక్వడా అవగాహన కార్యక్రమం

జన్నారం, ప్రభాతవార్త



పాఠశాల విద్యార్ధినిలకు పోషణ ప్వడా అవగాహన కార్యక్రమం నిర్వమించారు. పోషణ పక్వడా కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున జన్నారం మండలంలోని రంపూర్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని కిషోర బాలికలకు చిరుధాన్యలు, రక్తహీన˜తలపై ఏసిడి ఎసన సూపర్‌వైజర్ పద్మ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిరుధాన్యాలు తినడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను సమతుల్య పౌష్టికాహారం యొక్క ప్రాధాన్యత గురించి బాలికలకు వివరించారు. యుక్త వయస్సు నుండే ఆహారంలో తృణధాన్యాలు తీసుకుంటే రక్తహీనతను పూర్తిగా తగ్గించవ్చని దానితో పిల్లలు శారీరక, మానసిక ఎదుగుదల అభివృద్ధికి దోమదం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సులోచన, పాఠశాల ఉపాధ్యాయులు, అంగాన్వడి టీచర్లు సుశీల, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# అడవిలో ఆత్మీయ సమ్మేళనం



గూడూరు, మార్చి 25, ప్రభాతవార్త

పార్టీ కొరకు మీరు పని చేయండి...మీ కొరకు నేను పని చేస్తా...అంటూ మహబూబాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ పార్టీ శ్రేణులకు అప్పీల్ చేసారు. మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో చేపట్టిన రెండవ దశ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాల్లో భాగంగా శనివారం మండలంలోని మట్టెవాడ అటవీ ప్రాంతంలో నిర్వహించిన సభలో మండలానికి చెందిన పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. సాధరణ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో సిఎం కెసిఆర్ సూచనల మేరకు ఎమ్మెల్యే తన నియోజకవర్గ గ్రామాలలో పర్యటనకు శ్రీకారం చుట్టారు. అడవిలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ 'మీరే నాకు బలం..మీరే నాకు బలగం...మీ అందరిని కంటికి రెప్పలా కాపాడుకోవడం నా భాధ్యత.. కార్యకర్తలకు అండగా ఉంటా...ప్రతి ఒక్కరిని కాపాడుకుంటా' అంటూ అందరినీ ఆకట్టుకునే ప్రయత్నం చేసారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదని, ప్రతి కార్యకర్త ఇంటింటికి తిరిగి ఈ విశయాలను ప్రజలతో పంచుకోవాలని, పార్టీని పలచన చేసుకునే ప్రయత్నం చేయవద్దని హితవు పలికారు. పాత కొత్త తేడా లేకుండా అందరు కలిసికట్టుగా పని చేయాలని, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. గతంలో ఎన్నడు లేని అభివృద్ధి ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలోనే మన మండలంలో జరిగిందని, దీనిని ప్రతి ఒక్కరు ప్రత్యక్షంగా చూస్తూనే ఉన్నారని అన్నారు. పార్టీ ప్రజా ప్రతినిధులు ప్రతి నిత్యం ప్రజల్లో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాలలో చైతన్యవంతులైన ఓటర్లకు బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని తెలియజేయాలన్నారు. గ్రామాలలో సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే కృషి చేయాలని, ఇక క్రిడి నాయకులు, ప్రజాప్రతినిధుల స్థాయికి మించి ఉన్న సమస్యలు ఏవైనా ఉంటే తన ధృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. వచ్చే ఎన్నికల్లో మండలం నుండి బిఆర్ఎస్‌కు అత్యధిక మెజారిటీ వచ్చేలా కష్టపడాలన్నారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, దళిత బంధు అర్హులైన వారందరికీ అందే విధంగా గ్రామాలలోనే ప్రత్యక్షంగా ఎంపిక చేసే ప్రయత్నం చేయాలన్నారు. ప్రతి గ్రామాన్ని తాను కూడా సందర్శించి పథకాల మంజూరుకు కృషి చేస్తాన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని, ఏమాత్రం ఏమరపాటుతో ఉన్నా పోటీ పార్టీలు ప్రజల్లోకి వెళ్లే అవకాశం ఉందన్నారు. ఇకపోతే సర్పంచ్‌లందరికి పెండింగ్ బిల్లులు త్వరలో ప్రభుత్వం క్లియర్ చేయనుందని, వారికి ఇదొక శుభవార్త అని అన్నారు. అని ్న వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కెసిఆర్ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరిందని, గ్రామాల అభివృద్ధి కూడా జరిగిందన్నారు. నిధులు పుష్కలంగా రానున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధికి కృషి చేయాలని, ప్రజల కోసం పని చేసిన బిఆర్ఎస్ పార్టీకే ఎన్నికల్లో ఓట్లడిగే హక్కు ఉందని, దీనిని గుర్తుంచుకొని ముందుకు సాగాలని ఎమ్మెల్యే కోరారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో మండలపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటకృష్ణారెడ్డి, సురేందర్, ఎంపిపి సుజాత, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసిం, వైస్‌ఎంపిపి వీరన్న, సంపత్‌రావు, ఎంపిటిసిల ఫోరం, సర్పంచ్‌ల ఫోరంల అధ్యక్షులు కిషన్, లక్ష్మణ్‌రావులతో పాటు పార్టీ ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి కోసం పోటీ తత్వంతో పని చేయండి

**సర్పంచ్‌లు, కార్యదర్శులను కోరిన ఎమ్మెల్యే**

**12 జిపిలకు జాతీయ పురస్కారాలు అందజేత**

**ప్రథమస్థానం మట్టెవాడ-ద్వితీయం గూడూరు**



గూడూరు, మార్చి 25, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో గ్రామాల అభివృద్ధి కొరకు సర్పంచ్‌లు, పంచాయతి కార్యదర్శులు పోటీ పడి పని చేయాలని, అప్పుడే ప్రభుత్వాల నుండి ప్రజల నుండి ప్రశంసలు అందుతాయని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని 12 గ్రామపంచాయతీలను దీన్‌దయాల్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ క్రింద ఎంపిక చేయగా ఉత్తమ ప్రతిభ కనబరచిన సంబంధిత సర్పంచ్‌లకు, పంచాయతి కార్యదర్శులకు మండలస్థాయి జాతీయ పంచాయతి అవార్డు ప్రధానోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అవార్డులు దక్కించుకున్న సర్పంచ్‌లను, కార్యదర్శులను ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభినందించారు. మండలంలో ఉన్న 39 గ్రామపంచాయతీలు కూడా ఇలాంటి అవార్డుల కొరకు పోటీ పడాలన్నారు. గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు చేసే కృషి చరిత్రలో నిలిచిపోతుందని, కష్టపడే వారికి ఎప్పటికైనా మంచి పేరు లభిస్తుందని అన్నారు. మండలంలోని మట్టెవాడ గ్రామపంచాయతి ఆరు అంశాల్లో అవార్డులు సాధించి ప్రథమ స్థానంలో నిలవగా, ఐదు అంశాల్లో అవార్డులు పొందిన గూడూరు గ్రామపంచాయతి ద్వితీయ స్థానంలో నిలవడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేస్తూ ఆయా గ్రామాల సర ్పంచ్‌లు ఈసం సంధ్య, నూనావత్ రమేష్‌నాయక్ నాయక్‌లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రథమ స్థానంలో నిలిచిన మట్టెవాడకు తన కానుకగా సిడిపి నుండి రూ.5 లక్షలు మంజూరు చేస్తున్నట్లు సర్పంచ్‌ల చప్పట్ల మధ్య ఎమ్మెల్యే ప్రకటించారు. మిగిలిన పది పంచాయతీలు కూడా అంశాల వారీగా సాధించిన అవార్డులను ఎమ్మెల్యే ప్రస్తావిస్తూ మరిన్ని అవార్డులు పొందేందుకు పోటీ పడి పని చేయాలన్నారు. ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకోవాలని, నాయకులుగా కాకుండా సేవకులుగా పని చేయాలని హితవు పలికారు. ఈ సందర్భంగా మట్టెవాడ, గూడూరు, బొల్లెపెల్లి, అయోధ్యా పురం, ఊట్ల, సీతానాగారం, పాటిమీదితండ, గాజులగట్టు, బొద్దుగొండ, జంగుతండ, వెంగంపేట, ఏపూరు సర్పంచ్‌లు ఈసం సంధ్య , నూనావత్ రమేష్ నాయక్, లావుడ్య సునిత, తులసీరాం, సపావత్ రాజు, డిఎస్ పూజ, బానోతు రాధ, ఎస్.అరుణ, ముక్కా లక్ష్మణ్‌రావు, బి.అనిత, కట్ల భవాని, వాంకుడోతు మౌనిక, పంచాయతి కార్యదర్శులు జి.రమేష్, బి.భీమా, ధనలక్ష్మి, ఎ.కోటేష్, రేఖ, దేవా, రాజు, సత్తయ్య, అశోక్, మంజుల, విజిత, రజితలకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ప్రశంసాపత్రాలను అందజేసి బొకేలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో ఎంపిపి బానోతు సుజాత, జెడ్పీ కోప్షన్ సభ్యుడు ఎండి కాసిం, ప్రత్యేకాధికారి ఎర్రయ్య, ఎంపిడిఓ రోజారాణి, తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిఓ చంద్రమోహన్, వైస్‌ఎంపిపి వీరన్న, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కిషన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# తాళ్లపూసపల్లిలో కాంగ్రెస్ పాదయాత్ర

కేసముద్రం, మార్చి 25, ప్రభాతవార్త



మండలంలోని తాళ్లపూసపల్లి, అన్నారు, వెంక్య తండా, ధర్మారంతండాలలో హాత సేహాత్‌జోడో యాత్రలో భాగంగా మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు మురళీనాయక్ ఆధ్వర్యంలో శనివారం పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర నిర్వహిస్తున్న నాయకులకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లిన ఆ పార్టీ నాయకులు రా ష్ర ంలోని కెసిఆర్ ప్రభుత్వ వైఫల్యాలను విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ప్రజలు కష్టాలు తీరుతాయని, ప్రజలు ఇందుకు సహకరించాలని కోరారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డితో పాటు నాయకులు మిట్టకంటిరాంరెడ్డి, అల్లం నాగేశ్వర్‌రావు, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రాహుల్‌పై అనర్హత రాజకీయ కుట్ర

ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్

కాంగ్రెస్‌పార్టీ అగ్రనాయకుడు, భావి భారత ప్రధాని, వాయ్‌నాడ్ పార్లమెంట్ సభ్యుడు రాహుల్‌గాంధీపై ఎంపిగా అనర్హత వేటు వేయడం బిజెపి రాజకీయ కుట్రలో భాగమేనని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మహబూబాబాద్‌లో ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇది చీకటిరోజని అన్నారు. ఇలాంటి రాజకీయ కుట్రలతో నరేంద్రమోడి దురహంకారాన్ని ప్రదర్శిస్తున్నాడని అన్నారు. రాహుల్ గాంధీ ఒక సమావేశంలో మాట్లాడుతూ గుజరాత్‌కు చెందిన కొంతమంది కోట్ల రుపాయల ప్రజల సొమ్మును బ్యాంకుల నుండి అప్పుగా తీసుకొని ఎగనామం పెడుతుంటే అదే రాష్ట్రం నుండి వచ్చిన ప్రధాని ఏం చేస్తున్నాడని ప్రశ్నించినందుకు ఒక వ్యక్తి ద్వారా కేసు పెట్టించారని, న్యాయవ్యవస్థను అడ్డుపెట్టుకొని రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష వేయించారని ఆరోపించారువినపడకుండా చేయాలనే దురుద్దేశ్యంతోనే ఆయన పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేసారని ఆరోపించారు. ప్రశ్నించే వారిమీద అక్రమ కేసులు పెట్టించి బిజెపి ప్రభుత్వం భయభ్రాంతులకు గురి చేస్తున్నదని, రాజ్యాంగానికి రక్షణ లేదని, ఆర్థిక నేరస్తులకు కొమ్ము కాస్తూ ప్రజల గొంతుకగా ఉన్న రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడాన్ని దేశ ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెపుతారని వెన్నం శ్రీకాంత్‌రెడ్డి అన్నారు.

# ముస్తాబైన బద్దిపోచమ్మతల్లి ఆలయం

గూడూరు, మార్చి 25, ప్రభాతవార్త



గూడూరులోని శ్రీబద్దిపోచమ్మతల్లి ఆలయ ప్రాంగణం వార్షికోత్సవ వేడుకకు ముస్తాబైంది. స్థానిక కాకతీయుల కాలం నాటి శివాలయానికి అనుబంధంగా గత సంవత్సరమే ఈ బద్దిపోచమ్మతల్లి ఆలయాన్ని పాకాలవాగు ఒడ్డున నిర్మించారు. కొత్తగా గుడి కట్టి విగ్రహ ప్రతిష్ట చేసిన ప్రతి చోట మూడేళ్ల పాటు ఉత్సవాలు నిర్వహించాల్సిన ఆనవాయితీ ఉన్న క్రమంలో ఈనెల 26న బద్దిపోచమ్మతల్లి ప్రథమ వార్షికోత్సవ వేడుక నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్ణయించింది. ఈ క్రమంలో అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. వార్షికోత్సవ వేడుకలో భాగంగా ఆరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించనున్నారు. సోషల ్మీడి యాను కూడా ఉపయోగించి భక్తులను ఆహ్వానించే ప్రయత్నం చేపట్టారు.

# కేసముద్రంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

కేసము ద్రం, మార్చి 25, ప్రభాతవార్త



కేసముద్రం మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. రాహుల్‌గాంధీ పార్లమెంటు సభ్యతా ్వన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పోరిక సాయిశంకర్ పిలుపు మేరకు మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఉన్నత న్యాయస్థానాలకు వెళ్లి అప్పీల్ చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ పార్లమెంటు సె క్రెటరీ వెంటనే రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం బిజెపి దిగజారుడు రాజకీయానికి నిదర్శనమని యువజన కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు అల్లం గణేష్ విమర్శించారు. రాహుల్‌గాంధీపై విధించిన అనర ్హత చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. లేకుంటే మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్‌మీడియా కోఆర్డినేటర్ షేక్ ముజీబ్ అక్తర్, వార్డు సభ ్యలు తరాల సుధాకర్, బోడ విక్కి, యూత్ కాంగ్రెస్ నాయకులు అజిత్‌రెడ్డి, ఎండి సమీర్, ఖురేషి, సమీర్, హరికృష్ణ, తరుణ్, అఖిల్, సందీప్, నజీర్, మజహర్‌పాషా, వెంకన్న పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో సీమంతాలు

కేసముద్రం, మార్చి 25, ప్రభాతవార్త



ఇనుగుర్తి మండలం కోమటిపల్లి ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం సామూహిక సీమంతాల కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా గర్భిణీలు, బాలి ంతలకు పౌష్టికాహార ప్రాధాన్యత గురించి వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరా రు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీలం యాకయ్య, ఉపసర్పంచ్ కర్పూరపు ముత్తమ్మ, ఉమ్మడి పంచాయతి పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు జి.రాజకుమారి, బి.కవిత, ఎన్.జ్యోతి, ఎంవి రమణ, ఎం.విజయ, వినోద, శాంతి, సుశీల, మల్లిక, లలిత, హెల్పర్లు పాల్గొన్నారు.

# మళ్లీ వాయిదా పడిన గూడూరు అంగడి లీజు

గూడూరు, మార్చి 25, ప్రభాతవార్త

గూడూరు గ్రామపంచాయతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగడిని వచ్చే ఆర్థిక సంవత్సరానికి లీజుకు ఇచ్చేందుకు చేపట్టిన ప్రక్రియకు మరోమారు బ్రేక్ పడింది. పాలకమండలి, పెసా కమిటి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అంగడిలీజు గ్రామసభ ఎలాంటి తీర్మానం లేకుండానే సోమవారం నాటికి వాయిదా పడింది. ముచ్చటగా మూడవ సారి వాయిదా పడిన అంగడిలీజు గ్రామసభ నాల్గవ సారైనా ముడి పడుతుందా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. తొలుత అప్‌సెట్ ధర ఉత్తర్వులు అందగా వాయిదా పడిన గ్రామసభను ఈనెల 21న నిర్వహించగా అంగడిలీజు పొందేందుకు 21 మంది గిరిజనులు డిపాజిట్లు కట్టి లీజులో పాల్గొన్నారు. ప్రభుత్వ మద్దతు ధర రాకపోవడంతో గ్రామసభను శనివారం నాటికి వాయిదా వేసిన విశయం తెలిసిందే. కాగా శనివారం నాడు నిర్వహించిన గ్రామసభలో కూడా తాము మొదటగా అంగీకరించిన మొత్తం రూ.12.86 లక్షలకే అంగడి లీజు తీసుకుంటామని, అంతకంటే ఒక్కరుపాయి కూడా ఎక్కువ పెట్టబోమని పాటదారులు తేల్చి చెప్పారు. చివరకు రూ.19 లక్షల వరకు తాము లీజుకు అప్పగించడానికి సిద్దంగా ఉన్నామని పాలకమండలితో పాటు పెసా కమిటీ చెప్పినప్పటికీ పాటదారులు వినకపోవడంతో గ్రామసభను తిరిగి సోమవారం నాటికి వాయిదా వేస్తున్నట్లు సర్పంచ్, పెసా ఛైర్మన్ నూనావత్ రమేష్‌నాయక్ ప్రకటించారు.

# ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో నడవాలి: మంత్రి ఎర్రబెల్లి



నల్లబెల్లి, మార్చి 25, ప్రభాతవార్త

ప్రతి గ్రామం ప్రజల భాగస్వామ్యంతో అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. మండలంలోని రాంపూర్ గ్రామం ఇటీవల జాతీయ పంచాయతీ అవార్డుకు ఎంపిక కాగా గ్రామ సర్పంచ్ చింతపట్ల సురేష్‌కు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జ్ఞాపికను అందజేయడంతో పాటు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాలన్ని అభిశృద్ధి పథంలో ముందుకు దూసుకు వెళ్లినప్పుడే మండలాలు, మిగతా పట్టణాలు తెలంగాణ రాష్ట్రం మొత్తం అభివృద్ధికి సాధ్యం అవుతుందని దీనికి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలను భాగస్వామ్యం చేయాలని ఆయన సూచించారు. అనంతరం స్థానిక పంచాయతీ కార్యదర్శితో పాటు నల్లబెల్లి ఎంపిడివో విజయ్‌కుమార్, పంచాయతీ అధికారి కూచన ప్రకాష్‌లకు జ్ఞాపకను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, పంచాయతీ రాజ్ ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# పనులను వేగవంతం చేయాలి



మరిపెడ, మార్చి25, ప్రభాతవార్త

ప్రజల అవసరాలను తీర్చేవిధంగా మున్సిపాలిటి అభివృద్ధి చేపట్టాలని అందుకు తగినట్లుగా పక్కా ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. శనివారం మరిపెడ మున్సిపల్ పరిధిలోని ఆడిఇటోరియంలో డోర్నకల్, మరిపెడ మున్సిపాలిటీల ప్రణాళికపై ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆధ్వర్యంలో సంబంధిత మున్సిపల్ కౌన్సిలర్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కేటాయింపులకు తగ్గట్లుగా ఖర్చుపెట్టేందుకు పనుల రూపకల్పన జరుగాలని అన్నారు. నిధులు సమకూర్చుకోవడమే కాదని పనులు పూర్తిచేయించుకునే ఆసక్తికూడా అదేరీతిలో ఉండాలన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధికి కేటాయించిన కోట్లరూపాయలను ప్రజల అవసరాలను గుర్తించి సీసీరోడ్, మురికికాలువలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా భవిష్యత్తులో రోడ్ల విస్తరణ అవసరమని ఎక్కడైతే విశాలమైన రోడ్లు ఉంటాయె ఆ రోడ్లను అభివృద్ధి పరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా భూగర్భ విశాలమైన డ్రైనేజీ అవసరమని అందుకు తక్కువఖర్చుతో ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. డోర్నకల్ మున్సిపాలిటీలో జంక్షన్‌లు విస్తరిపంచేయాలని, ఆర్చి నిర్మాణాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీల అభివృద్ధికి సీసీరోడ్‌లు, డ్రేనేజీలు, త్రాగునీరు విద్యుత్తు వంటి సౌకర్యాలకు నిధులు ఖర్చు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈసందర్భంగా జీవో నెంబర్ 58,59ల క్రింద పట్టాల పంపిణీ చేపట్టగా 58జీవో కింద 49పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. 59జీవో కింద 48పట్టాలు పూర్తిచేయగా అందులో 8పట్టాలు పంపిణీకి సిద్దంగా ఉంచి ఒక పట్టాను సభలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయచైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, మున్సిపల్ చైర్మన్‌లు సింధూర, వీరన్న, కమీషనర్లు రాజు, శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# విభజన హామీలను అమలు చెయ్యని బిజెపిని రాష్ట్రంలో అడుకు పెట్టనివ్వం

## గజదొంగల ముఠాకు మోడి నాయకుడు

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్

ప్రజలను మోసం చెయ్యడంలో బిజెపిది అందవేసిన చెయ్యని ఎన్నికలహామీలను తుంగలో తొక్కిందని, విభజన చట్టంలో పొందుపర్చిన హామీలలో ఒక్కటి కూడా అమలు చెయ్యని బిజెపిని రాష్ట్రంలో అడుగు పెట్ట నివ్వమని సిపిఐ రాష్ట్రకార్యదర్శి కూనంనేని సాంబశివరావు హెచ్చరించాడు.సిపిఐ పార్టీ అద్వర్యంలో రాష్ట్ర విభజన సందర్బంలో విభజన చట్టంలో పొందుపర్చిన బయ్యారంలో ఉక్కుపరిశ్రమ, ఖాజీపేటలోరైల్వేకోచ్, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయంలను ఏర్పాటు చెయ్యాలని కోరుతూ ఈనెల25 నుండి ఏప్రిల్ 5వరకు ప్రజా పోరు యాత్రను చేపట్టారు ఈ యాత్రిను ఇనుపఖనిజం ఉన్న బయ్యారం మండల కేంద్రం నుండి శనివారం ప్రారంబించారు .ఈ పోరుయాత్ర ప్రారంబానికి అపార్టీ రాష్ట్రకార్యదర్శి కూనంనేని సాంబశివరావు ముఖ్యఅతిదిగా వచ్చి ఈ యాత్రను జెండాఊపి ప్రారంబించారు.ఈ సందర్బంగా జరిగిన బహిరంగసభలో అయన మాట్లాడుతూ బిజెపి ప్రతిఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామనిచెప్పి అదికారంలోకి వచ్చినతర్వాత కొత్తఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్నఉద్యోగాలనే ఊడగొట్టిందని .ప్రతి కుటుంబానికి జన్‌దన్ ఖాతాలో 15లక్షలు వేస్తానని చెప్పి నేటికి ఒక్క పైసా కూడా వెయ్యలేదని విదేశాల్లో దాగి ఉన్న నల్లదనం తీసుకు వస్తానని చెప్పి తెచ్చింది లేదని మోసం చెయ్యడమే బిజెపి నైజమని ప్రజలు గమనించాలని కోరారు.అసలు దొంగల ముఠాకు నాయకుడే నరేంద్రమోడి, రాహుల్ గాంధీ అన్నదాంట్లో తప్పేముందని మాట్లాడే సందర్బంలో లలిత్ మోడినీరబ్‌బోడి ఇంకా ఎంతమంది మోడీలు ఈదొంగల పేర్లతోఉన్నారోఅని సరాదగా సభలో అంటే లోక్‌సభలో అనర్హతవేటువేస్తారా అసలు అలీబాబా అరడజన్ గజదొంగల ముఠాకు నరేంద్రమోడియే నాయకుడని తాము చెబుతున్నామని తమపై దమ్ముఉంటే కేసులు పెట్టుకోవచ్చునని సవాల్ చేశాడు. శ్రీలంకలో అదేశ అద్యక్షుడిని ప్రజలు ఏవిదంగా తరిమి తరిమి కొట్టారో అదే విదంగా బారతప్రజలు నరేంద్రమోడినిఉరికించి ఉరికించి కొడుతారని అది ఎంతోదూరంలో లేదని అన్నారు.విభజన హామీలు అమలు జరిగే దాక ఈ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ పోరుయాత్రకు అపార్టీ రాష్ట్రకార్యవర్గసభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాస్‌రావు నాయకత్వంలో 14రోజులపాటు పాదయాత్ర సాగుతంది ఈ యాత్రలో మహబూబాబాద్ జిల్లాకార్యదర్శి విజయ్‌సారది,జనగామ, ములుగు, వరంగల్, హన్మకొండ, భూపాల్‌పెల్లి జిల్లాల కార్యదర్శులు ఈయాత్రోలో ఉంటారు. బయ్యారంలో జరిగిన ఈయాత్ర కార్యక్రమంలో వివిద జిల్లాల నుండి వచ్చిన వారితోపాటు స్థానిక నాయకులు కట్టెబోయిన శ్రీను, సారికశ్రీను, పుసులూరిరంగయ్య. ఏపూరిబ్రహ్మం, సారయ్య, అజయ్‌సారథి, కళింగరెడ్డి, రాజు, కొమిరె స్వామి,ముల్పూరి లక్ష్మినారాయణ, నాదేండ్లపద్మ .సాంబలక్ష్మి తదితరులు ఉన్నారు.






# సొంతింటి కల నెరవేర్చిన మహానుభావుడు కేసీఆర్

## రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్

మహబూబాబాద్, మార్చి25, ప్రభాతవార్త

నిరుపేదలకు నిలువనీడ కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చి సొంతింటికలను నెరవేర్చిన మహానుబావుడు సీఎం కేసీఆర్ అని రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళా స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని గిరిజనభవన్‌లో మహబూబాబాద్ తహశీల్దారు ఆధ్వర్యంలో మున్సిపల్ ఫరిధిలోని జీవో 58,59 ప్రభుత్వ ఉత్తర్వుల నిబంధనలతో ప్రభుత్వ భూమిలో ఇళ్ల క్రమబద్దీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భగా మంత్రి మాట్లాడుతూ.. పట్టాలు రానివారు ఆందోళన చెందరాదని, పన్నుల చెల్లింపులుతో అభివృద్ధి వేగవంతంగా ఉంటుందని, రోడ్లు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాలు తప్పనిసరిగా కల్పిస్తామన్నారు. ప్రభుత్వ భూమిలో కొంతమంది నాయకుల అండదండలతో గుడిసెలు వేస్తున్నారని అట్టి భూమి ప్రభుత్వానికి అవసరం ఉన్నప్పుడు తీసుకోవడం జరుగుతుందని అలా వేసుకోవడం సరైన పద్దతి కాదని, నిజమైన లబ్ధిదారులకు కచ్చితంగా ఇళ్లు కట్టిస్తామని అన్నారు. హక్కుపత్రాలు రానివారికి ఏప్రిల్ 1నుండి 30వరకు సర్వే చేయించి మున్సిపాలిటీ సహకారంతో అర్హులైన వారికి హక్కుపత్రాలు ఇస్తామన్నారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. నిరుపేదలు కడుపేదరికంతో ఎంతోకాలంగా స్థిరనివాసం ఉంటూ తాము ఉన్న ఇంటికే అనుమతిలేకపోవడం ప్రభుత్వం పేదింటి కలను సాకారం చేయాలనే దృఢసంకల్పంతో 58,59 ప్రభుత్వ ఉత్తర్వుల కింద అర్హులకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ప్రతివార్డుకు నిదులు కేటాయించడం జరుగుతుందన్నారు. రూ.50కోట్లతో మున్సిపాలిటీలో అత్యవసరమైన పనులు చేపట్టి ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. మెడికల్ కళాశాల నిర్మాణపనులు వేగవంతంగా జరుగుతున్నాయని దానితో పాటు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరైటన్లు తెలిపారు. 300పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసుకున్నామని, నిరుపేదలకు ఆధునిక వైద్యసౌకర్యాలతో అందుబాటులోకి రానున్నదని తెలిపారు. పేదలకు ఇళ్లకు సంబందించి హక్కుపత్రాలు వస్తే వారి బ్యాంకులోనుకు అవి ఉపయోగపడుతాయన్నారు. కలెక్టర్ శశాంక మాట్లాడుతూ.. జీవో 58 నిబందనల మేరకు 125గజాల వరకు నిరుపేదలకు ఉచితంగా క్రమబద్దీకరణ జరుగుతుందన్నారు. 58జావో కింద 672హక్కు పత్రాలు మంజురైనట్లు తెలిపారు. అంతకుమించిన ఇంటి స్థలానికి 59జీవో కింద క్రమబద్దీకరణ చేపడుతున్నందున ప్రజలు అర్ధంచేసుకోవాలని కోరారు. 59ప్రభుత్వ ఉత్వర్వుల కింద 9మందికి పట్టాలు చేయడం జరిగిందన్నారు. ఈ పట్టాలు ప్రైవేట్ పట్టాకు సమానంగా అర్హత కల్పిస్తామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పల్లె మౌళికవసతులు సమకూర్చుకొని ఆదర్శంగా నిలబడి జాతీయస్థాయి అవార్డులకు ఎంపికయ్యేస్థాయికి చేరుకోవడమే సీఎం కేసీఆర్ లక్ష్యం అన్నారు. ప్రస్తుతం ఉన్న స్థలంలో కొత్తగా ఇళ్లు నిర్మించుకుంటే ప్రభుత్వం తరుపున రూ.3లక్షల ఆర్థికసాయం అందజేయనున్నట్లు పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డివో కొమురయ్య, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, మార్నేని వెంకన్న, అజయ్‌సారధి, సూర్యనారాయణ, కమీషనర్ ప్రసన్నరాణి, తహశీల్దారు నాగభవాని, వార్డుకౌన్సిలర్లు పుష్పలత, శ్రీదేవి, ఫరీదా, జిల్లా అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ భూముల పరిరక్షణ అందరి బాధ్యత

## తహశీల్దార్ యోగేశ్వర్‌రావు

నెల్లికుదురు, మార్చి 25, ప్రభాతవార్త



ప్రభుత్వ భూముల పరిరక్షణ విధినిర్వహణలో బాగమేనని, ప్రభుత్వ భూములను పరిరక్షించుకోవాల్సిన బాద్యత ప్రతి ఒక్కరికి ఉందని స్థానిక తహశీల్దార్ యోగేశ్వర్‌రావు అన్నారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ... మండల కేంద్రంలోని 317 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూమిని పరిరక్షించుకుంటూనే,అ సర్వే నెంబర్‌లో ఉన్నటువంటి వ్యక్తులకు ఉన్న పట్టాలను సైతం పరిశీలించాల్సిన బాద్యత ఉందన్నారు.ఈ క్రమంలో అనెంబర్‌లో ఎంతమంది పట్టాతో ఉన్నారు,ఎన్ని ఎకరాల్లో ఉన్నారనే విషయాలను ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తూ, సంబందిత సర్వే నెంబర్‌లో సర్వే చేయించి మిగులుగా ఉన్న ప్రభుత్వ భూమి పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ భూముల్లో ప్రవేట్ వ్యక్తులు ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# పెట్రోల్‌బంక్‌ను తనిఖీ చేసిన తహసిల్దార్

గూడూరు, మార్చి 25, ప్రభాతవార్త

మండలంలోని పొనుగోడు శివారులో నిర్వహిస్తున్న ఓ పెట్రోల్‌బంక్‌ను తహసిల్దార్ అశోక్‌కుమార్ శనివారం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా స్టాకు వివరాలను, రికార్డుల నిర్వహణను పరిశీలించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేసిన అయోధ్యాపురంలోని 179/2/2 సర్వే నంబర్‌లోని వివాదాస్పద స్థలాన్ని సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు. మండలంలోని మర్రిమిట్ట సర్పంచ్ మాలోతు సునిత మాతృ వియోగానికి గురికాగా వారి తండాకు వెళ్లిన తహసిల్దార్ సర్పంచ్ తల్లి కమిలి మృతదేహాన్ని సందర్శించి నివాళుల ర్పించారు. అనంతరం చంద్రుగూడెం ప్రాంతంలో ఏకలవ్య పాఠశాల భవన సముదాయ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు.

